


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక — ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 41 | మంగళవారం 23 - 9 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 41 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 23 TUESDAY SEPTEMBER 2025 PAGES : 8 Rs :2-00


# ఏపీలో సరికొత్త డిజిటల్ శకం... జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో చంద్రబాబు కీలక ప్రసంగం

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తీసుకురావడమే లక్ష్యమని, డిజిటల్ పరివర్తన ద్వారానే ఇది సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలను ప్రజల మొబైల్ ఫోన్లకే చేర్చేలా రాష్ట్రంలో 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పటికే 751 రకాల పౌర సేవలను అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. సోమవారం విశాఖపట్నంలో కేంద్ర ఐటీ, సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 'సివిల్ సర్వీసెస్ – డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అనే ప్రధాన ఇతివృత్తంతో రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐటీ, ఈ-గవర్నెన్స్‌పై దృష్టి సారించడం వల్ల పాలనలో గణనీయమైన మార్పులు వచ్చాయని, కమ్యూనికేషన్ రంగంలో వచ్చిన సంస్కరణలు ప్రజా జీవితంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తన హయాంలోనే ఈ-సేవ, మీ-సేవ వంటి



కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల వద్దకు తీసుకెళ్లామని, ఇప్పుడు ఈ-ఫైల్స్, ఈ-కేబినెట్ వంటి విధానాలతో నిర్ణయాలు వేగవంతం అయ్యాయని వివరించారు. అయితే, సాంకేతికతను వినియోగించుకుంటున్న క్రమంలో సైబర్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు.

**రాష్ట్రంలో క్వాంటం వ్యాలీ, సంజీవని ప్రాజెక్టు**

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ హబ్‌గా మార్చే దిశగా అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్రంలో "క్వాంటం వ్యాలీ"ని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. దీని ద్వారా క్వాంటం కంప్యూటింగ్ సేవలను ప్రభుత్వ, విద్య, వైద్య రంగాలకు అందుబాటులోకి తీసుకురావచ్చని, ఇక్కడ ఒక బలమైన ఎకో సిస్టం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. క్వాంటం కంప్యూటర్ల తయారీ సంస్థలు కూడా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. మరోవైపు వైద్య రంగంలో టెక్నాలజీని అనుసంధానిస్తూ 'సంజీవని' ప్రాజెక్టును ప్రారంభించామని, బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు దేశవ్యాప్తంగా అమలు కావడానికి ఆస్కారం ఉందని ఆయన అన్నారు.

**దేశాభివృద్ధిలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుంది**

రానున్న పదేళ్లు దేశానికి అత్యంత కీలకమని, సాంకేతికత కారణంగా సేవలు, ఉద్యోగాలు, ఉత్పాదక రంగాల్లో వేగంగా మార్పులు వస్తున్నాయని చంద్రబాబు విశ్లేషించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'స్వదేశీ ఉత్పత్తుల' నినాదాన్ని స్వాగతిస్తున్నామని, దేశంలో తయారైన ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి ఒక సెమీ కండక్టర్ పరిశ్రమను కేటాయించినందుకు ప్రధానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. గతంలో బీపీఓ విధానం ద్వారా యువతకు ఉద్యోగాలు లభించాయని, కానీ ఇప్పుడు కొన్ని యాప్‌ల ద్వారా వస్తున్న ఆర్థిక ప్రయోజనాలు విదేశాలకు తరలిపోతున్నాయని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. సమీప భవిష్యత్తులో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్‌టెక్ పార్కుల ద్వారా జాతీయ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన భాగస్వామి అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం, సదస్సులో భాగంగా 'డిజిటల్ ఏపీ' సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇదొక విప్లవాత్మకమైన అడుగు: జగన్



అమరావతి: దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) శ్లాబులపై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. జీఎస్టీలో చేపట్టిన క్రమబద్ధీకరణను ఆయన స్వాగతించారు. సరళమైన, న్యాయమైన పన్నుల వ్యవస్థను రూపొందించే దిశగా ఇది ఒక విప్లవాత్మక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కొత్త విధానం వల్ల వస్తువులు, సేవలు ప్రతి పౌరుడికి మరింత సులభంగా, అందుబాటు ధరల్లో లభించేందుకు మార్గం సుగమం అవుతుందని జగన్ పేర్కొన్నారు. "జీఎస్టీ పునర్నిర్మాణం సరళమైన, న్యాయమైన పన్ను వ్యవస్థ వైపు ఒక విప్లవాత్మక అడుగు. వస్తువులు, సేవలను ప్రతి పౌరుడికి మరింత సరళంగా, సరసమైనదిగా మార్చడానికి ఈ చర్యలు ఎంతో తోడ్పడతాయి" అని ఆయన అన్నారు. అమలు ప్రక్రియలో తొలినాళ్లలో కొన్ని ఫిర్యాదులు, నిర్వహణలో లోపాలు ఉండవచ్చని అభిప్రాయపడుతూనే, ఇదొక నిరంతర ప్రక్రియ అని జగన్ తెలిపారు. అంతిమంగా దీని ప్రయోజనాలు సామాన్య వినియోగదారులకు కచ్చితంగా చేరుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇది కచ్చితంగా ఆర్థిక వ్యవస్థలో వినియోగానికి, మరింత పెట్టుబడులకు అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది" అని ఆయన తన పోస్టులో వివరించారు.

## టారిఫ్‌లపై ఎందుకు స్పందించట్లేదంటే: రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు మన ఎగుమతులపై అమెరికా 50శాతం సుంకాల భారం వేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఇంతవరకు భారత్ నేరుగా స్పందించలేదు. ఈ విషయమై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ప్రశ్న ఎదురైంది. దానికి ఆయన ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. "అవును ప్రభుత్వం ఇంతవరకు రియాక్ట్ కాలేదు. విశాల దృక్పథం, గొప్ప మనసు ఉన్నవారు ఏ విషయంపైనైనా వెంటనే స్పందించరు" అని బదులిచ్చారు. మొరాకో పర్యటనలో ఉన్న ఆయన.. అక్కడి ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

### విజయవాడ దుర్గమ్మ దర్శనానికి..

## 20లక్షల మంది వస్తారని అంచనా: మంత్రి అనిత



విజయవాడ: నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ నేడు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దసరా ఉత్సవాల తొలిరోజు కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. దుర్గమ్మను ఏపీ మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అనిత మీడియాతో మాట్లాడారు. తెలుగు ప్రజలందరికీ ఆమె దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అంగరంగ వైభవంగా అమ్మవారి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. భక్తుల కోసం తగిన ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. మొత్తం 36 విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారని.. 4,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. "గతేడాది దసరా నవరాత్రుల్లో 13 లక్షల మంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ ఏడాది సుమారు 20 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నాం. వీఐపీలకు ప్రత్యేక స్లాట్ ఏర్పాటు చేశాం.. ఆ సమయంలో వారు దర్శనం చేసుకుంటారు. వీఐపీ భక్తులు దర్శనానికి వచ్చినా.. సామాన్యులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశాం. వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచాం. స్త్రీ శక్తి పథకం వల్ల ఉచిత బస్సుల్లో చాలా మంది మహిళలు వస్తారని ఆశిస్తున్నాం. రాబోయే సంవత్సరాల్లోనూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వమే ఉండాలని అమ్మవారిని కోరుకున్నా. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శక్తిని, యుక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నా. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించాను" అని అనిత తెలిపారు.

## విజయవాడ ఉత్సవ్‌కు ఆలయ భూముల వినియోగంపై పిటిషన్.. డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు



దిల్లీ: విజయవాడ ఉత్సవ్ కు ఆలయ భూములు వినియోగిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. వ్యవసాయ భూములైతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మూడో వ్యక్తికి అభ్యంతరాలు ఏంటని అసహనం వ్యక్తం చేసింది. ఆలయ భూములను కమర్షియల్‌గా వినియోగిస్తున్నారంటూ పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. వ్యవసాయ భూములను ఎగ్జిబిషన్ పేరుతో వాడటం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై ప్రభుత్వం తరఫు న్యాయవాది ఆదినారాయణ వాదనలు వినిపిస్తూ ఆ భూములను చాలా కాలం క్రితమే ప్రైవేటు వ్యక్తి లీజుకు తీసుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ భూములతో పిటిషనర్‌కు నేరుగా ఏదైనా సంబంధం ఉందా? అని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఎవరికీ సమస్యలు లేవని.. కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటైన సొసైటీ ఆ భూముల నిర్వహణ చూస్తోందని ఆదినారాయణ తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు 56 రోజులకు రూ.45లక్షలు దేవాదాయశాఖకు చెల్లించారని పేర్కొంది. భక్తుల పేరుతో అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారన్నారు. విజయవాడ ఉత్సవ్‌ను నిలిపేందుకు రాజకీయ కారణాలతోనే పిటిషన్ వేశారని చెప్పారు. వ్యవసాయ భూములైతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని.. మూడో వ్యక్తికి అభ్యంతరాలు ఏంటని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఇంకా ఏమైనా ఉంటే హైకోర్టు చూసుకుంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ అన్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై జోక్యానికి విషయమేమీ కనిపించడం లేదని పేర్కొంటూ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది.

### బీహార్ ఎన్నికలకు కసరత్తు..

## నవంబరులో మూడు దశల్లో పోలింగ్!




న్యూఢిల్లీ :బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల సందడి మొదలైంది. ప్రస్తుత శాసనసభ గడువు మరో రెండు నెలల్లో ముగియను ండ టంతో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఏర్పాట్లను వేగవంతం చేసింది. రాష్ట్రంలో కీలకమైన ఛఠ్ పూజ పండుగ తర్వాత ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని భావిస్తున్న ఈసీ, నవంబరు 5 నుంచి 15వ తేదీ మధ్య మూడు దశల్లో పోలింగ్ నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు వచ్చే వారం కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బీహార్‌లో పర్యటించనున్నారు. ఆయన పర్యటన ముగిసిన తర్వాత, అక్టోబరు మొదటి వారంలో ఎన్నికల పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. బీహార్ అసెంబ్లీ గడువు నవంబరు 22వ తేదీతో ముగియనుంది. ఈలోగా ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది.

**ఓటర్ల జాబితాపై తీవ్ర వివాదం**

మరోవైపు, ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ తీవ్ర వివాదాస్పదంగా మారింది. జాబితా నుంచి ఏకంగా 65 లక్షల మంది ఓటర్లను తొలగించినట్లు విపక్షాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. ఈసీ చర్యను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, సెప్టెంబరు 30న ప్రకటించే తుది ఓటర్ల జాబితా చట్టవిరుద్ధంగా ఉందని తేలితే మొత్తం జాబితాను రద్దు చేస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. కాగా, 2020లో కూడా బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు దశల్లోనే జరిగాయి. మొత్తం 243 స్థానాలకు జరిగిన ఆ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి విజయం సాధించి అధికారాన్ని నిలబెట్టుకోగా, ఆర్జేడీ నేతృత్వంలోని కూటమి ప్రతిపక్షానికే పరిమితమైంది.

### ప్రభుత్వ బడుల ముందు 'నో అడ్మిషన్స్'..

## బోర్డులే నా లక్ష్యం: మంత్రి లోకేశ్



అమరావతి: రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల ముందు 'నో అడ్మిషన్స్' బోర్డును చూడటమే తన లక్ష్యమని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఏడాది 100 పాఠశాలల్లో ఈ పరిస్థితిని సాధించామని, త్వరలోనే రాష్ట్రంలోని 42 వేల ప్రభుత్వ బడులను అదే స్థాయికి తీసుకెళ్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సోమవారం శాసనసభలో నర్సరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెం.117, 85లను ఈ ఏడాది మే 13న రద్దు చేసినట్లు లోకేశ్ తెలిపారు. ఈ జీవోలు ప్రాథమిక విద్యావ్యవస్థకు గొడ్డలిపెట్టుగా మారాయని, దీనివల్ల సుమారు 10 లక్షల మంది పేద విద్యార్థులు ప్రభుత్వ బడులకు దూరమయ్యారని ఆయన అన్నారు. తన పాదయాత్ర సమయంలో పలువురు ఉపాధ్యా యులు ఈ జీవోను రద్దు చేయాలని కోరారని గుర్తుచేశారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉన్నతాధికారులతో 33 సమావేశాలు నిర్వహించి, ఆ జీవోలను రద్దు చేసి, వాటి స్థానంలో కొత్త జీవోలు 19, 20, 21 తీసుకొచ్చామని వివరించారు. కొత్త విధానం ప్రకారం, 'ప్రతి తరగతికి ఒక టీచర్' ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం రాకముందు కేవలం 1398 పాఠశాలల్లో ఈ విధానం అమల్లో ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్యను 9620కి పెంచామని చెప్పారు. అదేవిధంగా, గతంలో 124గా ఉన్న అప్పర్ ప్రైమరీ స్కూళ్లను 729కి అప్‌గ్రేడ్ చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం 'మన బడి %-% మన భవిష్యత్తు' కార్యక్రమాన్ని ప్రారంభించామని లోకేశ్ తెలిపారు. దాతల నుంచి పారదర్శకంగా నిధులు సేకరించి, పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. బడులకు ఇప్పటికే స్టార్ రేటింగ్ విధానం ప్రవేశపెట్టామని, వాటిని మెరుగుపరిచే బాధ్యత స్థానిక శాసనసభ్యులపై ఉందని సూచించారు. దీంతో పాటు, నివాసానికి కిలోమీటరు కంటే ఎక్కువ దూరంలో పాఠశాల ఉన్న విద్యార్థులకు రవాణా ఖర్చుల కింద నెలకు రూ.600 చొప్పున పది నెలల పాటు అందిస్తామని ప్రకటించారు. ఈ ఏడాది సుమారు 70 వేల మంది విద్యార్థులకు ఈ ప్రయోజనం అందు తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలలను మించి ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతామని మంత్రి హామీ ఇచ్చారు.

# జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి




రాయల్ జర్నలిజం( బాపట్ల) సెప్టెంబర్ 22: ప్యాడిసన్ పేట జగనన్న కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా నివాస ప్రజలు కాలనీలో అంతర్గత రోడ్లు,వీధి దీపాలు, త్రాగునీరు సౌకర్యం కల్పించాలంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి సి.హెచ్. గంగయ్య మద్దతుగా మాట్లాడుతూ బాపట్ల పట్టణం నందు గల ప్యాడిషన్ పేట జగనన్న కాలనీ లేఔట్ లో గత నాలుగు సంవత్సరాల నుండి సుమారు 1000 కుటుంబాలు నివాసం ఉంటున్నా నాటి నుండి నేటి వరకు ఈ ప్రదేశం లో ఉంటున్న కాలనీ వాసులను ఏ వార్డు పరిధిలోకి చేర్చకుండా నివాసాలకు ఇంటి నెంబర్లు ఇవ్వకుండా కనీసం నివసిస్తున్నటువంటి ప్రాంతంలో అంతర్గత రోడ్లు నిర్మాణం నోచుకోక, త్రాగునీరు,విద్యుత్ వీధి దీపాలు లేక ప్రభుత్వం ఇస్తున్నటువంటి రేషన్ తీసుకొచ్చుకోవాలంటే కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణాతీతం అన్నారు దీనికి తోడు అకాల వర్షాలు కారణంగా రోడ్లపై వర్షపు నీరు వలన విషపూరిత కీటకములు,పాములు చేరి కాలనీలోని పిల్లలు పాఠశాలలకు వెళ్ళటానికి వృద్ధులు, వికలాంగులు నడవడానికి నరకయాతన అనుభవించాల్సి వస్తుంది అనేక పర్యాయాలు అధికారుల కార్యాలయాలు చుట్టూ తిరిగి అర్జీలు ఇచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదు అన్నారు జగనన్న కాలనీ వాసులను తక్షణమే డోర్ నెంబర్లు వెయ్యాలి అందుబాటులో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలి అంతర్గత రోడ్లు కు మేరకలు తోలి త్రాగునీరు సక్రమంగా అందించాలి.వీధి దీపాలు తక్షణమే ఏర్పాటు చేయాలి పై సమస్యలు పరిష్కారం చూపవలసిందిగా కోరుతూ ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో జగనన్న కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అర్జీ అందించినప్పటికీ హౌసింగ్ పీడీ,మున్సిపల్ కమిషనర్ అధికారులు ఇద్దరు ఒకరిపై ఒకరు మా పరిధి కాదంటే మా పని కాదంటూ చెప్పడం శోచనీయమని అన్నారు ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి అధికారులు దృష్టికి తీసుకెళ్తుంటే అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరించడం దారుణమని కనీసం బాపట్ల శాసనసభ్యులైనా ప్రజల పడుతున్న ఇబ్బందులను గమనించి పరిష్కారం చూపాలని ప్రజలు మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు లేని పక్షాన జగనన్న కాలనీవాసులు అందరిని ఐక్యం చేసి ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడి చేసి ప్రజా సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల నాయకులు కె. శరత్ జగనన్న కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు శీను,నాని, లోకేష్, భాగ్యలక్ష్మి,లలిత కుమారి,సల్మా సాంబశివరావు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ సేవలను మరింత వేగవంతంగా ప్రజలకు అందించడానికి చర్యలు తీసుకోవాలి






రాయల్ జర్నలిజం( బాపట్ల) సెప్టెంబర్ 22: జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ముమ్మరంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఉపాధి హామీ పథకం, జి.ఎస్. డబ్ల్యూ.ఎస్ సేవలు, స్వామిత్వ, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీలో అవసరం మేర ఇంకుడు గుంతలు మంజూరు చేయాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ పథకం క్రింద వర్మి కంపోస్ట్ యార్డులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో ఉపాధి హామీ పథకం క్రింద పనులు చేపట్టాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో స్వామిత్వ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ సేవలను మరింత వేగవంతంగా ప్రజలకు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో జి.ఎస్. డబ్ల్యూ.ఎస్ సేవలను పెండింగ్ లేకుండా సత్వరమే ప్రజలకు అందించాలని ఆయన చెప్పారు. మనమిత్ర క్యాంపు మరియు ఆధార్ సీడింగ్ వాహనాల లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. కర్లపాలెం మండల పరిషత్ అభివృద్ధిఅధికారి అభివృద్ధి పనుల అమలులో వెనుకబడి ఉన్నారని పద్ధతి మార్చుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జి.ఎస్ బ్ల్యూ.ఎస్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలోఎక్కడ ప్రజలు ఇబ్బందులు పడకూడదు... జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

- అభివృద్ధిలో బాపట్ల జిల్లా రాష్ట్ర స్థాయిలో టాప్ 3 లో ఉండాలి.
- ఈ నెల 26 మరియు 27 తేదీలలో జిల్లా లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది



రాయల్ జర్నలిజం(రేపల్లె) సెప్టెంబర్ 22: రాష్ట్ర అభివృద్ధిలో బాపట్ల జిల్లా టాప్ 3 లో ఉండేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం రేపల్లె రెవిన్యూ డివిజన్ కార్యాలయం నందు ఆర్డీఓ యన్.రామలక్ష్మి, డి ఎస్ పి.ఏ.శ్రీనివాసరావు తో కలసి నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో బాపట్ల జిల్లా టాప్ 3 లో ఉండేలా అధికారులు అందరు పనిచేయాలన్నారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లోను,డివిజన్,మండల స్థాయి లో ప్రజా సమస్యల పరిస్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని, పి జి ఆర్ ఎస్ లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు జిల్లా అధికారులు, మండల అధికారులు సమస్యల అర్జీల పై తీసుకున్న చర్యల కు సంబంధించి జిల్లా,డివిజన్,మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా పై ప్రతి శాఖ జిల్లా అధికారులు మరియు మండల స్థాయి అధికారులు అన్ని ఫైల్స్ %వ% - ఆఫీసు ద్వారానే జిల్లా కలెక్టర్ కు పంపించాలని ఆదేశించారు. ఈ నెల 26 మరియు 27 తేదీలలో జిల్లా భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని, జిల్లా అధికారు,మండల స్థాయి అధికారులు అందరు సమన్వయము చేసుకొని జిల్లాలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా,ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రమాదం ఉన్న గ్రామాల ను ముందుగానే గుర్తించి అక్కడ పరిస్థితులు పరిశీలించుకొని అధికారులు అందరు వరదలు ఎదుర్కొవడానికి సిద్దంగావుండలన్నారు. అవసరమైన చోట్ల బోట్స్,గజ ఇతగాలు,వైద్యసిబ్బంది, అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని. వరదల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పనిచేయాలని కలెక్టర్ గారు ప్రతి రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ అధికారులకు ఏదైనా పని చెపితే 24 గంటల్లో పూర్తి చేయాలని,ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల లోపు అధికారులకు కలెక్టర్ ఫోన్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో పారిశుద్ధ్య పై సంబంధిత అధికారులు దృష్టి



పెట్టాలని, అక్కడ అక్కడ ఎక్కువ కొబ్బరి బొండాల చిప్పలు,ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసి దిబ్బలు ఉన్నాయని వాటిని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు పంచాయతీ సెక్రటరీ లు చూడాలని డి పి ఓ ను ఆదేశించారు. రాష్ట్రంలోని 26 జిల్లాలో స్వచ్చంద్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమాలు బాగా నిర్వహించారో అ జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. వర్షాల సమయంలో వివిధ రకాల జ్వరాలు రావడం జరుగుతుందని,దీని పై డి యం %d% హెచ్ ఓ,డి సిహెచ్ ఇద్దరు ప్రతి రోజు జిల్లా లో పర్యటించి మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది అందురు ఆసుపత్రిలో, పి హెచ్ సి, సి హెచ్ సి లలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది తో వాట్సాప్ గ్రూప్ చేయాలని అందులో జిల్లా కలెక్టర్ ను యాడ్ చేయాలన్నారు .ప్రజలు వ్యాధుల బారిన పడకుండా వైద్య అధికారులు ముందస్తు ఏర్పాటు చేయాలని డి యం %d% హెచ్ ఓ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో పర్యటించినపుడు,జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఉన్నపుడు ప్రజలు కలెక్టర్ కు సమస్యల అర్జీలు ఇవ్వడం జరుగుతున్నదని నేను అర్జీని పూర్తి గా చదివి ఆ తర్వాత సంబంధిత శాఖకు పంపించడం జరుగుతుందన్నారు. అర్జీదారుని సమస్య పరిష్కరం అవుతుందా లేదా పరిస్కారం చేయలేని పరిస్థితి లో మీ సమస్యలను పరిష్కరం చేయలేమని ఫోన్ ద్వారా లేదా లెటర్ ద్వారా అర్జీదారుల కు సమాచారం తెలియజేయాలన్నారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారుల నుండి సమస్యల అర్జీలను స్వీకరించి అర్జీదారుల చెప్పే సమస్యలను సానుకూలంగా వింటూ అర్జీలను స్వీకరించి మీ సమస్యలను పరిశీలించి పరిష్కరం చేయడం జరుగుతుందని కలెక్టర్ అర్జీదారుల కు చూచించారు. అనంతరం రేపల్లె మండలం పెనుమూడి వారది లో ప్రవహిస్తున్న నీటిని పరిశీలించారు,భట్టిప్రోలు మండలం, ఇలేరు పలేపాలెం,తూర్పుపాలెం ప్రాంతంలో ఉన్న కరకట్ట గతం సంవత్సరం లో వచ్చిన వరదలకు దెబ్బతిన్న కరకట్టకు మరమ్మతులు చేపట్టిన కరకట్ట గురించి ఇరిగేషన్ ఏ ఈ కలెక్టరకు వివరించారు. .ఇపుడు వస్తున్న వర్షాలకు మళ్ళీ కరకట్ట దెబ్బతినకుండా ముందు జాగ్రత్తగా ఏలాంటి చర్యలు తీసుకుంటారని ఇరిగేషన్ ఏ ఈని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైన ప్రమాదం జరుగుతుందని తెలిస్తే వెంటనే పనులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండి సంబంధిత అధికారులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో అన్నిశాఖల మండల స్థాయి అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి పోటీ తత్వంతో పనిచేయాలి .... జిల్లా కలెక్టర్ డా.వి వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం( బాపట్ల) సెప్టెంబర్ 22: జిల్లా యంత్రాంగం పరిపాలనలో పారదర్శకంగా, నాణ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డా. వి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్ కలెక్టర్ కార్యాలయ పి.జి.ఆర్.ఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాపట్ల జిల్లా పరిపాలనలో అన్ని విభాగాలలో ఇతర జిల్లాల కంటే ర్యాంకింగ్లో మొదటి మూడు వలసలలో ఉండే విధంగా సిబ్బంది పని చేయాలని ఆయన అన్నారు. ప్రతి ఉద్యోగి పోటీ తత్వంతో పనిచేయాలన్నారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చే ప్రతి సమస్యను పారదర్శకతతో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆయన చెప్పారు. పి జి ఆర్ ఎస్ కు సంబంధించి నివేదికల విభాగాలను మండల,శాఖల, అధికారుల వారీగా తయారుచేసి అందజేయాలని ఆయన తెలిపారు. పిజిఆర్ఎస్ కు వచ్చే సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. జిల్లాలో ఏమైనా సమస్యలు ఏర్పడిన యెడల, వాటి విషయాలు తెలుసుకుని సత్వర పరిష్కార చర్యల కొరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా. వి వినోద్ కుమార్, డిఆర్ఓ కు తెలిపారు. ఈ కమాండ్ కంట్రోల్ డిఆర్ఓ ఆధ్వర్యంలో పనిచేస్తుందని ఆయన తెలిపారు. కంట్రోల్ రూమ్ నందు ప్రతి శాఖకు సంబంధించి ఒక ప్రతినిధి ఉండాలన్నారు. ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ లో రెండు టీవీలను ఏర్పాటు చేసి న్యూస్ చానల్స్ లో వచ్చే వార్తలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేసి సమస్యల సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ మరియు జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి నాగిరెడ్డి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జున రావు, పిజిఆర్ఎస్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ కోణంతో వ్యవహరిస్తూ అర్జీలను చట్టపరిధిలో పరిష్కరించాలి

## నడవడానికి ఇబ్బంది పడుతున్న వృద్ధుని వద్దకు స్వయంగా వెళ్ళి అర్జీ స్వీకరించిన జిల్లా ఎస్పీ





రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 22: మానవీయ కోణంతో వ్యవహరిస్తూ అర్జీలను చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ శ్రీ. బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారులతో జిల్లా ఎస్పీ గారు ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మానవీయ కోణంతో వ్యవహరిస్తూ అర్జీలను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. సుమారు 80 సంవత్సరాల వయస్సు కలిగిన భట్టిప్రోలుకు చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి బత్తుల సుబ్బారావు తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చినాడు. అతడు నడవలేక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గురించి సిబ్బంది ద్వారా జిల్లా ఎస్పీ తెలుసుకున్నారు. వెంటనే స్వయంగా వృద్ధుడి వద్దకు వెళ్ళి అతడితో ఆప్యాయంగా మాట్లాడి అతడి సమస్యను గురించి అడిగి తెలుసుకున్నారు. మానవీయత కోణంలో వ్యవహరిస్తూ వృద్ధుని సమస్యను పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. అత్తారింటి వేధింపులు, భూవివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీల మోసాలు ఇతర పలు సమస్యల పరిష్కారం కోసం మొత్తం 65 మంది పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.... జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్

## డిజిటల్ అరెస్ట్ అనేది లేదు: డిజిటల్ అరెస్ట్ చేస్తున్నట్టు వీడియో కాల్ వస్తే స్పందించవద్దు




రాయల్ జర్నలిజం( బాపట్ల) సెప్టెంబర్ 22: డిజిటల్ అరెస్ట్ (ఆన్లైన్ వీడియో కాల్ లో అరెస్ట్) అనేది లేదని, డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు చేసే వీడియో కాల్స్ కు స్పందించవద్దని ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ప్రజలకు తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ సైబర్ నేరాల పై ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రచార పోస్టర్లు, కరపత్రాలను సోమవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, సైబర్ నేరాలు కూడా అంతే వేగంతో పెరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరిగి, ఇంటర్నెట్ ప్రతి ఇంట్లోకి ప్రవేశించడంతో సైబర్ నేరగాళ్లు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని, ఆ మోసాలకు బలికాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇటీవల చీరాలలో ఒక విశ్రాంతి ఉద్యోగిని డిజిటల్ అరెస్ట్ పేరుతో భయభ్రాంతులకు గురిచేసి అతని వద్ద నుండి సుమారు కోటి పదిలక్షల నగదును సైబర్ నేరగాళ్లు దోచుకున్నారన్నారు. విద్యావంతులు సైతం సైబర్ నేరాల బారిన పడుతుండడం మనం చూస్తున్నామన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. డిజిటల్ అరెస్ట్, పీఎం కిసాన్ యాప్ ఏపీకే ఫైల్స్ మోసాలు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, నకిలీ లోన్ యాప్స్, పార్ట్ టైం జాబ్స్, నకిలీ వెబ్సైట్లు, బ్యాంకింగ్, ఈ కామర్స్, సోషల్ మీడియా వంటి పలు రకాల మోసాలకు సైబర్ నేరగాళ్లు పాల్పడుతూ బాధితుల వద్ద నుంచి నగదు కొల్లగొడుతున్నారన్నారు.

ఇటీవలి కాలంలో చోటు చేసుకుంటున్న కొన్ని ముఖ్యమైన సైబర్ నేరాలు:

డిజిటల్ అరెస్ట్: పోలీసులు, సీబీఐ, ఈడీ, టెలికాం శాఖ, కస్టమ్స్ లేదా ఇంటర్‌నేషనల్ కొరియర్ సంస్థల పేరుతో వాట్సాప్ వీడియో కాల్ చేస్తారు. “మీరు విచారణలో ఉన్నారు” అని చెప్పి, వీడియో ఆఫ్ చేయకుండా నిర్బంధిస్తారు. ఆ సమయంలో మీ బ్యాంక్ ఖాతాలు, వ్యక్తిగత వివరాలు అడిగి, డబ్బులు బలవంతంగా బదిలీ చేయిస్తారు. ఈ మోసాలకు ఉన్నత విద్యావంతులు సైతం బలయ్యారు. గతంలో చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేటపాలెం గ్రామంలో నివాసముండే విశ్రాంతి ఉద్యోగిని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నట్లు భయభ్రాంతులకు గురిచేసి అతడి నుండి సుమారు 74 లక్షల రూపాయల నగదును సైబర్ నేరగాళ్ల ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు. ఆ కేసును బాపట్ల జిల్లా పోలీసులు విజయవంతంగా చేదించి ఇతర రాష్ట్రాలలో ఉన్న ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది.

- భారత చట్టాల్లో “డిజిటల్ అరెస్ట్” (ఆన్లైన్ లో అరెస్ట్) అనే పదం లేదు.
- మీ వ్యక్తిగత లేదా బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పవద్దు.
- ఎంత భయపెట్టినా డబ్బు బదిలీ చేయకండి.
- ఇలాంటి కాల్ వచ్చిన వెంటనే కాల్ డిస్కనెక్ట్ చేయండి.
- వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయండి.
- గోల్డెన్ అవర్ లో రిపోర్ట్ ఫిర్యాదు చెయ్యాలి.

౨ పీఎం కిసాన్ యాప్ APK ఫైళ్ల పేరుతో సైబర్ మోసాలు:

రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన అనే స్కీమ్ అమలు చేస్తుంది. దీని ద్వారా అర్హులైన రైతులకు ప్రతి సంవత్సరం రూ.6,000 నగదు నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తూ సైబర్ నేరగాళ్లు నకిలీ APK ఫైళ్ల రూపంలో మోసాలకు పాల్పడుతున్నారు. “PM-KISAN డబ్బు పొందేందుకు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేయండి” అనే పేరుతో లింక్ పంపుతారు. ఈ లింక్‌ను ఓపెన్ చేస్తే APK ఫైల్ డౌన్‌లోడ్ అవుతుంది. డౌన్‌లోడ్ చేసిన యాప్‌ను ఓపెన్ చేయగానే, అది మీ ఫోన్‌లో మాల్వేర్ ఇన్‌స్టాల్ చేస్తుంది.

- APK ఫైళ్లను అనుబంధం లేని వెబ్‌సైట్ల నుండి డౌన్‌లోడ్ చేయవద్దు.
- PM-KISAN అధికారిక వెబ్‌సైట్: [https://pmkisan.gov.in] ను మాత్రమే ఉపయోగించండి.

-ఇన్వెస్ట్మెంట్ మోసాలు: ఈ రోజుల్లో తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ లాభాలు పొందాలనే ఆశతో చాలా మంది ఇన్వెస్ట్‌మెంట్లు చేస్తున్నారు. దీనికి ప్రధానంగా స్టాక్ మార్కెట్ లో అధిక లాభాలు కోసం అనధికార వెబ్సైట్లు మరియు యాప్స్ లలో పెట్టుబడులు పెడుతున్నారు. దీనిని సైబర్ నేరగాళ్లు అవకాశంగా తీసుకుని, ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే మరింత ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తాయని ఆశ చూపుతూ, రకరకాల కారణాలు చూపించి వేల, లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిస్తారు. డబ్బులు గెలిచినట్లుగా వాళ్ల ఫేక్ వెబ్‌సైట్‌లో చూపిస్తారు. కానీ అవి నిజమైన డబ్బులు కావు. ఆ డబ్బులు మీ బ్యాంక్ ఖాతాలో జమకావు. దానికి వారు వివిధ కారణాలు చూపించి, మీకు ఆశ కల్పించి మరింత డబ్బును తమ ఖాతాలో జమ చేయించుకుంటారు. తీరా బాధితులు మోసపోయామని గుర్తించే సరికి, జరగవలసిన నష్టం జరిగిపోతుంది.

-అధికారిక గుర్తింపు లేని కంపెనీల్లో పెట్టుబడి పెట్టవద్దు.
-అధిక లాభాలు వాగ్దానం చేస్తున్న స్కీములపై నమ్మకంతో ముందుకు వెళ్లవద్దు.
-ఎస్.ఈ.బి.ఐ (భారత స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ)లో రిజిస్ట్రేషన్ ఉందా అని చెక్ చేయండి.
-సోషల్ మీడియా వేదికలపై వచ్చే ‘ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్ల’ను నమ్మవద్దు.

**నకిలీ లోన్ యాప్‌లు :**

అనేక నకిలీ లోన్ యాప్‌లు సోషల్ మీడియా, మెసేజ్ లింకుల ద్వారా లభ్యమవుతున్నాయి. వీటిలో రిజిస్టర్ అయ్యే క్షణం నుండి వ్యక్తిగత వివరాలు, కాంటాక్టులు, ఫోటోలు, గ్యాలరీ డేటా మొత్తం మోసగాళ్లకు చేరిపోతాయి. తొలుత చిన్న మొత్తంలో లోన్ మంజూరు చేస్తారు. కానీ చెల్లింపుల్లో ఆలస్యం జరిగితే అధిక వడ్డీలు విధించి, అవమానకరమైన ఫోటోలు, వీడియోలు సృష్టించి బంధువులు, స్నేహితులకు పంపిస్తామని బెదిరిస్తారు.

- ఆకర్షణీయమైన ఆఫర్లు సులభమైన లోన్లు వెనుక సైబర్ మోసగాళ్ల వల దాగి ఉంటుంది అప్రమత్తంగా ఉండాలి.

-గుర్తింపు పొందిన బ్యాంకులు, ఎం.బి.ఎఫ్.సి లు ఆమోదించిన యాప్ ల ద్వారానే లోన్లు తీసుకోవాలి.
- ఆర్.బి.ఐ వెబ్‌సైట్‌లో ఆమోదిత ఫైనాన్షియల్ సంస్థల జాబితా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది.
- ఏపీకి ఫైల్స్ ద్వారా లోన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోరాదు.
- యాప్ డౌన్లోడ్ చేసుకున్న తర్వాత కాంటాక్ట్ పర్మిషన్స్ ఫొటోస్ వీడియోస్ పర్మిషన్స్ కానీ ఇవ్వకూడదు.

- ఫేక్ వెబ్‌సైట్లు: ప్రసిద్ధ పర్యాటక కేంద్రాలు, సేవల పేరిట నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి ప్రజల నుంచి నగదు దోచుకుంటున్నారు. అసలైన సంస్థలను పోలిన నకిలీ వెబ్‌సైట్లు సైబర్ కేటుగాళ్లు నేరాలకు ఉపయోగిస్తున్నారు. బాపట్ల జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన సూర్యలంకలోని హరిత రిసార్ట్స్ వెబ్సైట్ పేరును పోలిన నకిలీ వెబ్సైట్ ను సైబర్ నేరగాళ్లు రూపొందించి దాని ద్వారా యాత్రికుల నగదును దోచుకున్నారు. వారు ఇదే రకంగా ప్రముఖ పర్యాటక కేంద్రాలు, దేవస్థానాల వెబ్సైట్లను పోలిన నకిలీ వెబ్సైట్లను సృష్టించి నేరాలకు పాల్పడినారు. ఇటీవల రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ముద్దాయిలను నకిలీ వెబ్సైట్ల కేసులో అరెస్ట్ చేయడం జరిగింది.




- ఎప్పుడూ URL చెక్ చేయండి. https ఉన్నవెబ్సైట్ లను మాత్రమే ఓపెన్ చేయండి
- ఫేక్ వెబ్సైట్ లో ఒక ఫార్మ్ పెట్టి డేటా అనగా మన పేరు మొబైల్ నెంబర్ తదితర వివరాలు తీసుకోని వాట్స్ అప్ లో చాట్ చేస్తారు, అసలైన వెబ్సైట్ లో స్లాట్ బుకింగ్ ఆప్షన్ ఉంటుంది పేమెంట్ వెబ్సైట్ లోనే చేస్తారు ఈ తేడా ను గమనించుకోవాలి.
- అనుమానం ఉంటే, గూగుల్‌లో ఆ వెబ్‌సైట్ గురించి రివ్యూలు చూడండి.

**బ్యాంకింగ్ మోసాలు:**

మీ ఖాతా బ్లాక్ అయింది”, ‘KYC పూర్తిచేయండి” వంటి సందేశాలు పంపించి, డెబిట్/క్రెడిట్ కార్డు వివరాలు, ఓటీపీ తీసుకొని ఖాతాలోని డబ్బును మాయం చేస్తారు.

-బ్యాంకులు ఎప్పుడూ OTP లేదా పాస్‌వర్డ్ అడగవు ౦ ఎవరికీ ఇవి చెప్పవద్దు.
-అధికారిక బ్యాంక్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారానే లాగిన్ అవ్వండి.
- లింక్ క్లిక్ చేసేముందు URLను జాగ్రత్తగా పరిశీలించండి.
- అకౌంట్ నుంచి డబ్బు పోయిందని అనుమానం వస్తే వెంటనే బ్యాంక్‌కు సమాచారం ఇవ్వండి.

**-సోషల్ మీడియా మోసాలు:**

ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటివి ఉపయోగించి ఫేక్ అకౌంట్లు సృష్టించి, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి మన ఫొటోస్ న్యూడ్ గా మార్ఫ్ చేసి మన కుటుంబ సభ్యులు మరియు బంధువులకు ఫొటోస్ పంపుతామని బ్లాక్ మెయిల్ చేస్తారు.

- ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు స్వీకరించే ముందు వారి ప్రొఫైల్‌ను పరిశీలించండి.
- మీ ఫోటోలు, వ్యక్తిగత సమాచారం పబ్లిక్‌గా పెట్టవద్దు.
- సోషల్ మీడియా ద్వారా ఎవరైనా OTP, పాస్‌వర్డ్, బ్యాంక్ వివరాలు అడిగితే ఎవరికీ చెప్పవద్దు.

వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామజిక మాధ్యమాలు ఉపయోగించి పోలీస్ ఉన్నతాధికారులుగా, సమాజంలో రాజ్యాంగ బద్ధంగా ఉన్నతమైన స్థానాలలో ఉన్న ప్రముఖుల ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల చీరాల ఆనంద పేటకు చెందిన మహిళకు సైబర్ మోసగాళ్ళు ఫోన్ చేసినారు. ఫోన్ చేసిన వ్యక్తి తనకు తాను ఆరోగ్య శాఖ ప్రతినిధిగా నటించి, పాలిచ్చే తల్లుల కోసం ముఖ్యమంత్రి జనని సురక్ష పథకం కింద రూ. 70 లక్షలు కేటాయించారని వారిని నమ్మించాడు. కాల్ చేసిన వ్యక్తి ఫిర్యాది పరిధిలోని వ్యక్తుల ఫోన్ నంబర్లను తీసుకొని సదరు వ్యక్తులను సంప్రదించి, మాయమాటలతో ప్రలోభ పెట్టి %ద్వారా డబ్బు బదిలీ చేయమని వారిని ఒప్పించాడు. మొత్తం ముగ్గురు బాధితుల నుండి రూ.1,64,724/- నగదును మోసపూరితంగా బదిలీ చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలలో ఉంటున్న సైబర్ నేరగాళ్లను ఈ కేసులో అరెస్టు చేయడం జరిగింది.

**-ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు:**

- తెలియని నెంబర్ల నుండి వచ్చే కాల్స్, మెసేజ్‌లను నమ్మవద్దు.
-అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా తొలగించండి.
- బలమైన పాస్‌వర్డులు (అక్షరాలు, సంఖ్యలు, స్పెషల్ కేరెక్టర్లు కలిపి) ఉపయోగించండి.
- రెండు దశల భద్రత (2FA) ఉపయోగించండి.

యాప్‌లను అధికారిక ప్లే స్టోర్/యాప్ స్టోర్ నుంచే డౌన్‌లోడ్ చేయండి.

- సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునేటప్పుడు జాగ్రత్త వహించండి.

-సైబర్ నేరానికి గురైతే తీసుకోవలసిన చర్యలు:

- వెంటనే 1930 నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ కు ఫోన్ చేయండి.
- www.cybercrime.gov.in లో ఫిర్యాదు నమోదు చేయండి.
- సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి.
- మీ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించబడుతుంది.

బాపట్ల జిల్లా ప్రజలకు సైబర్ నేరాలు జరుగుతున్నా తీరు పట్ల అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకు వచ్చేందుకు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఎస్పీ తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, ముఖ్యమైన ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి వాహనమిత్ర పథకం లబ్ధి అందాలి

## దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు(సెప్టెంబర్ 22):** : వాహనమిత్ర పథకం అర్హుడైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఎంపిడిఓ లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి సోమవారం వాహనమిత్ర పథకం కింద అందిన దరఖాస్తులపై జిల్లా పరిషత్ సీఈఓ, ఎంపిడిఓ లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వాహనమిత్ర పథకం కింద అందిన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం వెంటనే పూర్తిచేయాలన్నారు. జిల్లాలో వాహనమిత్ర పథకానికి 11770 దరఖాస్తులు అందాయని, వాటిలో 7581 దరఖాస్తులు ఈ-కెవైసి పూర్తి అయ్యాయని, మిగిలిన దరఖాస్తుదారుల ఈ-కెవైసి పనులు వెంటనే పూర్తిచేసి, అర్హులైన దరఖాస్తుదారుల పరిశీలన వెంటనే పూర్తి చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం వాహనమిత్ర పథకం కింద అర్హులైన వాహన యజమానులకు ఆర్థిక సహాయ అందిస్తున్న దృష్ట్యా, గ్రామ సచివాలయాలు ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లో ఈ-కెవైసి ప్రక్రియ, దరఖాస్తుల పరిశీలనలను వెంటనే పూర్తి చేయాలనీ కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపికలో ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, జిల్లాలోని ఎంపిడిఓ లు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు, వ్యాపారులకు కూడా ప్రయోజనం - ఎంపీ పుట్టా మహేష్ కుమార్

- జీఎస్టీ సంస్కరణలతో తగ్గనున్న ధరలు.: రైతులు, పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు.
- వినియోగం పెరిగి వ్యాపారులకు కూడా లబ్ధి.: పండుగల సమయంలో సంతోషం కలిగించే నిర్ణయం.
- ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు(సెప్టెంబర్ 22):** . గత 11 ఏళ్లలో ఎన్నో సాహసోపేతమైన సంస్కరణలు తీసుకువచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన జీఎస్టీ శ్లాబుల మార్పు దేశ ఆర్థిక రంగంలోనే కీలక సంస్కరణగా నిలుస్తుందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. నేటి నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వచ్చిన సందర్భంగా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. గతంలో ఉన్న నాలుగు శ్లాబుల విధానాన్ని మార్చి, 28%, 12% శ్లాబ్ లను పూర్తిగా ఎత్తివేస్తూ 5%, 18% శ్లాబులు మాత్రమే ఉండేట్లు తీసుకువచ్చిన సంస్కరణలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ఎంపీ చెప్పారు. పాలు, పాల ఉత్పత్తులపై జీఎస్టీను పూర్తిగా తీసివేయడం, 12 శాతం పన్ను పరిధిలో ఉన్న 99 శాతం వస్తువులు జీరో శాతానికి తగ్గించడం, షాంపూ, టూత్‌పేస్ట్, తలనూనెలు, సబ్బులు, నెయ్యి, వంటపాత్రలు వంటి అనేక నిత్యావసర వస్తువులపై పన్ను 5 శాతానికి తగ్గించడం ప్రజలకు నిజమైన పండుగేనన్నారు. ముఖ్యంగా వ్యవసాయ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో పన్నులు తగ్గడం ప్రజలకు మేలు చేసే అంశం. అలాగే కార్లు, ఏసీలు, ఫ్రిజ్ లపై జీఎస్టీ 28% నుంచి 18% కి తగ్గడంతో మధ్యతరగతి ప్రజలకు కూడా ఎంతో ఉపశమనం కలిగిస్తుందన్నారు. 2 శ్లాబుల పన్ను విధానం, ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్లు చిన్నవ్యాపారాలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ మార్పుల వల్ల కొనుగోళ్లు పెరుగుతాయని, దీంతో డిమాండ్, ఉత్పాదకత పెరిగి, తద్వారా కొత్త ఉద్యోగాలు వస్తాయని, దీనితో వ్యాపారులకు, నిరుద్యోగ యువతకు కూడా ప్రయోజనం కలుగుతుందన్నారు. అన్ని వర్గాల వారికి ఈసారి దసరా, దీపావళి పండుగలు ముందే వచ్చిన సంతోషం కలుగుతోందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. జీఎస్టీ శ్లాబులు తగ్గిస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ఎంపీ అభినందనలు తెలియచేసారు. ఇదే సమయంలో జీఎస్టీ సంస్కరణల వల్ల మన రాష్ట్ర ఖజానాకు దాదాపు రూ. 8 వేల కోట్ల నష్టం కలిగే పరిస్థితి ఏర్పడినా.. పేద ప్రజలు, చిన్న వ్యాపారుల ప్రయోజనం కోసం సంస్కరణలను స్వాగతిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ఉదార మనస్తత్వాన్ని చాటుకున్నారని ప్రశంసించారు. ప్రజలంతా జీఎస్టీ సంస్కరణలను స్వాగతించి, భారీగా తగ్గిన పన్నుల వల్ల లబ్ధి పొందుతారని ఆశిస్తున్నట్లు ఎంపి చెప్పారు.



# విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు..

## ఈ రూట్లలోనే వెళ్లండి.. పోలీసుల అలర్ట్



అమరావతి : విజయవాడలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి! ట్రాఫిక్ కష్టాలు లేకుండా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్, విశాఖపట్నం వైపు నుండి వచ్చే వాహనాలకు దారి మళ్లింపులు ఉంటాయి. పార్కింగ్ కోసం ప్రత్యేక యాప్ కూడా అందుబాటులో ఉంది. ఈ పండుగ సీజన్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ మళ్లింపులకు సంబంధించి మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.విజయవాడలో దసరా ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాలు నేటి (సెప్టెంబర్ 22) నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతాయి. అలాగే విజయవాడ ఉత్సవ్ కూడా నిర్వహిస్తున్నారు. అందుకే నగరంలో ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. విజయవాడలో దసరా ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని నగర పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే వాహనాలు నల్లకుంట దగ్గర దారి మార్చుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఈ మళ్లింపులు సోమవారం నుండి అక్టోబరు 2 వరకు అమల్లో ఉంటాయి. భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ చర్యలు తీసుకుంటున్నారు.'హైదరాబాద్ వైపు నుంచి విశాఖపట్నం వైపునకు వెళ్లే వాహనదారులు.. నల్లగుంట దగ్గర నుంచి వెస్ట్ బైపాస్ మీదుగా చిన్న ఆవుటపల్లి, హనుమాన్ జంక్షన్ వైపు వెళ్లాలి. విశాఖపట్నం వైపు నుంచి హైదరాబాద్ వైపునకు కూడా ఇదే మార్గంలో రావాల్సి ఉంటుంది. హైదరాబాద్ వైపు నుంచి మచిలీపట్నం వైపు వెళ్లే వాహనాల విషయానికి వస్తే.. నల్లగుంట దగ్గర వెస్ట్ బైపాస్ ఎక్కి చిన్న ఆవుటపల్లి, కేసరపల్లి మీదుగా వెళ్లాలని సూచించారు. వాహనాలు తిరుగు ప్రయాణంలో ఇదే మార్గంలో వెళ్లాలి. హైదరాబాద్ వైపు నుంచి గుంటూరు, చెన్నై వైపునకు వెళ్లే వాహనాల విషయానికి వస్తే.. నార్కెట్‌పల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ల, అద్దంకి, మేదరమెట్ల మీదుగా వెళ్లాలి. చెన్నై వైపు నుంచి విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలు, విశాఖ నుంచి చెన్నై వైసే వెళ్లే వాహనాలు ఒంగోలు, త్రోవగుంట, చీరాల, బాపట్ల, రేపల్లె, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్లాలి' అని సూచించారు.'విజయవాడలో పార్కింగ్ విషయానికి వస్తే.. నగరంలోని భవానీపురం వైపు నుంచి వచ్చే వాహనాలు.. కుమ్మరిపాలెంలోని టీటీడీ పార్కింగ్, పున్నమి ఘాట్, ఎంవీ రావు ఖాళీ స్థలం, భవానీ ఘాట్, సెంట్రల్ వేర్ హౌస్ గ్రౌండ్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ పార్కింగ్, సుబ్బారాయుడు పార్కింగ్, భవానీపురం లారీ స్టాండ్, సితార సెంటరు, సోమా గ్రౌండ్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, గొల్లపూడి పంట కాలువ రోడ్డులో పర్కా చేయాలి. మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ, గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు సంగీత కళాశాల మైదానం, ఎఫ్ఐసీ మట్టి రోడ్డు పార్కింగ్, బీఆర్‌టీఎస్ రోడ్డు, జింఖానా మైదానంలో పార్కింగ్ చేయాలి' అని సూచించారు.దుర్గగుడి చుట్టుపక్కల ప్రాంతాల్లో పార్కింగ్ కోసం యాప్ అందుబాటులోకి తీసుకొచ్చారు 'దసరా 2025 యాప్' ద్వారా 25 ప్రాంతాల్లో పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ యాప్ ద్వారా ఏ పార్కింగ్ ప్రదేశంలో ఎన్ని వాహనాలు పడతాయి, ఎంత ఖాళీ ఉందో తెలుసుకోవచ్చు. అంతేకాదు, హైదరాబాద్, విశాఖ, గుంటూరు నుండి వచ్చే వాహనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దుర్గగుడి దగ్గర పార్కింగ్ కోసం కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. పార్కింగ్ ప్రాంతాల్లో ఏఐ ఆధారిత కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు వాహనాలను లెక్కిస్తాయి. ఖాళీ స్థలం గురించి సమాచారాన్ని యాప్‌లో అప్‌డేట్ చేస్తాయి. హైదరాబాద్, విశాఖ, గుంటూరు నుండి వచ్చే వాహనాలకు జాతీయ రహదారుల దగ్గర పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. పార్కింగ్‌కు వెళ్లే రూట్ మ్యాప్, సమాచారం కోసం ఫోన్ నంబర్లు కూడా యాప్‌లో ఉన్నాయి. ఈ యాప్‌లో మొత్తం 28 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయి.

# ఏపీ నుంచి మరో కొత్త వందేభారత్ రైలు..

అమరావతి :ఏపీ ప్రజలకు ఒక శుభవార్త! విజయవాడ నుండి బెంగళూరుకు తిరుపతి మీదుగా ఒక కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం కానుంది. దీని ద్వారా బెంగళూరుకు ప్రయాణ సమయం దాదాపు మూడు గంటలు తగ్గుతుంది. తిరుమల శ్రీవారి భక్తులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీపావళికి ఈ రైలు పట్టాలెక్కే అవకాశం ఉంది. దీని రాకతో ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉంటుందని భావిస్తున్నారు. మరిన్ని వివరాలు త్వరలో తెలుస్తాయి!ఏపీ ప్రజలకు మరో తీపికబురు.. మరో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పట్టాలెక్కబోతోంది. ఈ రైలు తిరుమల శ్రీవారి భక్తులకు కూడా ఉపయోగంగా ఉంటుంది. దాదాపు ఐదు నెలలుగా ఈ రైలు గురించి చర్చ జరుగుతుండగా.. ఈసారి పక్కాగా పట్టాలెక్కుతుందని తెలుస్తోంది. విజయవాడ నుంచి బెంగళూరుకు కొత్త వందేభారత్ వయా తిరుపతి మీదుగా ప్లాన్ చేశారు. మే నెలలోనే ఈ ప్రతిపాదనలు తెరపైకి రాగా.. ఆ తర్వాత క్లారిటీ రాలేదు. తాజాగా ఈ రైలును దీపావళికి ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ రైలు అందుబాటులోకి వస్తే బెంగళూరుకు ప్రయాణ సమయం దాదాపు 3 గంటలు తగ్గుతుందని చెబుతున్నారు. అటు తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు ఉపయోగంగా ఉంటుందంటున్నారు.ఈ విజయవాడ-బెంగళూరు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను దీపావళి పండుగకు దేశవ్యాప్తంగా ప్రారంభించే ఐదు కొత్త రైళ్లలో ఒకటిగా ఉందని చెబుతున్నారు.. త్వరలోనే ఈ రైలుపై ప్రకటన వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే బెంగళూరుకు 8 నుంచి 9 గంటల్లోనే చేరుకోవచ్చని.. అలాగే విజయవాడ నుంచి తిరుపతికి నాలుగు గంటల్లోనే వెళ్లొచ్చంటున్నారు. అయితే వాస్తవానికి రెండు, మూడు నెలల క్రితమే ఈ వందేభారత్‌ను ప్రారంభించాలనుకున్నారట. కానీ కొన్ని కారణాలతో వాయిదా పడింది అంటున్నారు. తాజాగా ఈ రైలును దీపావళి నుంచి పట్టాలెక్కించాలని భావిస్తున్నాటరు.విజయవాడ-బెంగళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు వారానికి ఆరు రోజులు నడిచేలా ప్లాన్ చేశారట. మంగళవారం మాత్రం ఈ రైలు అందుబాటులో ఉండేలా షెడ్యూల్ రూపొందించారట. విజయవాడ నుంచి ఉదయం 5.15 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.15 గంటలకు బెంగళూరు చేరుకునేలా షెడ్యూల్ నిర్ణయించారట. ఈరైలు తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం మీదుగా బెంగళూరుకు చేరుకునేలా షెడ్యూల్ ఉంటుందట. ఈ రైలు తిరుగు ప్రయాణంలో బెంగళూరులో మధ్యాహ్నం 2.45 గంటలకు బయలుదేరుతుందట.. రాత్రి 11.45 గంటలకు విజయవాడ చేరుకుంటుందట. ప్రస్తుతం విజయవాడ నుండి బెంగళూరు వెళ్లడానికి కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే ఉంది.. వారానికి 3 రోజులు మాత్రమే నడుస్తుంది. వందేభారత్ రైలు రాకతో ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది అంటున్నారు.ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్.. విజయవాడలో ఉదయం 5.15 గంటలకు బయలుదేరి.. ఉదయం 5.39కు తెనాలి, ఉదయం 6.28కు ఒంగోలు, ఉదయం 7.43కు నెల్లూరు, ఉదయం 9.45కు తిరుపతి, చిత్తూరుకు ఉదయం 10.27, కాట్పాడి రైల్వే స్టేషన్‌కు ఉదయం 11.13కు, కృష్ణరాజపురం మధ్యాహ్నం 13.38కు, ఎస్ఎంవీటీ బెంగళూరుకు మధ్యాహ్నం 14.15 చేరుకునేలా ప్లాన్ చేశారట. ఈ రైలు అదే రోజు తిరుగు ప్రయాణంలో.. బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 14.58కు కృష్ణరాజపురం, కాట్పాడి సాయంత్రం 17.23కు, చిత్తూరు సాయంత్రం 17.49, తిరుపతి సాయంత్రం 18.55, నెల్లూరు రైల్వే స్టేషన్‌కు రాత్రి 20.18, ఒంగోలు రైల్వే స్టేషన్‌కు రాత్రి 21.29, తెనాలికి రాత్రి 22.42, విజయవాడకు రాత్రి 23.45 గంటలకు చేరుకుంటుంది' అని ఐదు నెలల క్రితం షెడ్యూల్ ఒకటి వైరల్ అయ్యింది. అయితే ఈ కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుపై క్లారిటీ రావాల్సి ఉంది.

# విజయవాడ దుర్గమ్మకు అమ్మో అన్ని మంగళసూత్రాలు ఉన్నాయా?.. దసరాకు ప్రత్యేకంగా!



అమరావతి :విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయం దసరా ఉత్సవాలకు సిద్ధమైంది. అమ్మవారు రోజుకో రూపంలో దర్శనమిస్తారు. ప్రత్యేకంగా 12 రకాల మంగళసూత్రాలను అలంకరిస్తారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, అన్నదాన సదుపాయాలు ఏర్పాటు చేశారు. %ఎంఘా%లకు అంతరాలయ దర్శనం ఉంటుంది. అభిప్రాయం తెలియజేయడానికి QR కోడ్ సదుపాయం ఉంది. సాంకేతికతను ఉపయోగించి భక్తులకు మంచి అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేశారు. దర్శనం వేళలు, ఇతర వివరాలు తెలుసుకొని అమ్మవారిని దర్శించుకోండి. విజయవాడ ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలకు ముస్తాబైంది. నేటి నుంచి అక్టోబర్ 2 వరకు కన్నులపండుగగా వేడుకలు నిర్వహిస్తారు.. అమ్మవారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శమివ్వనున్నారు.దేశ, విదేశాల నుంచి భక్తులు అమ్మవారి దర్శనం కోసం తరలిరానున్నారు. అయితే విజయవాడ కనకదుర్గమ్మకు 12 రకాల మంగళసూత్రాలు ఉన్నాయి. వీటిని దసరా ఉత్సవాల్లో అమ్మవారికి అలంకరిస్తారు. అమ్మవారి విగ్రహానికి, కల్యాణమూర్తులకు ఈ మంగళసూత్రాలు అలంకరిస్తారు. వీటిని ఉత్సవాల్లో మాత్రమే బయటకు తీస్తారు. మిగతా రోజుల్లో బ్యాంకు లాకరులో భద్రంగా ఉంచుతారు. దుర్గమ్మ దసరా వేడుకల్లో 11 రోజులు 11 రూపాల్లో దర్శనమిస్తారు. ఒక్కో అలంకారానికి తగిన ఆభరణాలతో పాటు మంగళసూత్రాలు ధరింపజేస్తారు. భక్తులు అమ్మవారిని కొంగు బంగారంగా భావిస్తారు.

విజయవాడలో సోమవారం తెల్లవారుజాము నుంచి కనకదుర్గమ్మ దర్శనం మొదలైంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 9 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నారు. భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అన్నదాన కేంద్రం, లడ్డూ ప్రసాదం కౌంటర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇంద్రకీలాద్రి దిగువన వినాయక ఆలయం దగ్గర, కుమ్మరిపాలెం దగ్గర క్యూలైన్లు ఉన్నాయి. భక్తులు క్యూలైన్లలో రెండు కిలోమీటర్లు నడిచి కొండపైకి వెళ్తున్నారు. ఈ మేరకు భక్తులు ఘాట్‌రోడ్డు మీదుగా అమ్మవారిని దర్శించుకుంటున్నారు. దర్శనం తర్వాత శివాలయం మెట్ల మార్గం ద్వారా కిందకు దిగిపోతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు, ప్రసాదం పంపిణీ సక్రమంగా జరుగుతున్నాయి.దుర్గమ్మ దర్శనానికి వెళ్లే భక్తులకు ముఖ్య గమనిక. మొదటి రోజు కాకుండా మిగిలిన 10 రోజులు ఉదయం 4 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు దర్శనం ఉంటుంది. ఈసారి VVIPలకు మాత్రమే అంతరాలయ దర్శనం ఉంటుంది. మిగతా ఎవరికీ అనుమతి లేదు. రూ.300 టికెట్ తీసుకున్న వారికి బంగారు వాకిలి దర్శనం లభిస్తుంది. ప్రతిరోజు సాయంత్రం 6.30 నుండి 7.30 వరకు అమ్మవారికి మహానివేదన, పంచహారతులు జరుగుతాయి. ఆ సమయంలో గంటసేపు దర్శనాలు నిలిపివేస్తారు. అధికారులు భక్తులకు కొన్ని సూచనలు చేస్తున్నారు. %ఎంఘా%లు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక దర్శనాలు ఉంటాయి. ఉదయం 7 నుండి 9 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు వీరికి దర్శనం కల్పిస్తారు. ఈ సమయాల్లోనే రావాలని అధికారులు కోరుతున్నారు. నగరోత్సవం రోజు సాయంత్రం 4 గంటలకు కన్నుల పండుగగా నగరోత్సవం నిర్వహిస్తారు.సీపీ సార్.. మా అమ్మ చదువుకోమని టార్చర్ చేస్తోంది.. బాలుడు ఫిర్యాదుదసరా శరన్నవరాత్రుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు కలెక్టర్ లక్ష్మీశ. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనం చేయించేందుకు సాంకేతికతను ఉపయోగించారు. భక్తులు తమ అభిప్రాయాలను, సమస్యలను తెలియజేయడానికి క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేశారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, దర్శనం క్యూలైన్లలో ఈ సదుపాయం ఉంది. సుమారు 1.8 కి.మీ మేర క్యూలైన్ ఉంది. అక్కడ క్యూఆర్ కోడ్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్‌లను పెట్టారు. ప్రతి 100 మీటర్లకు ఈ పోస్టర్‌లు ఉంటాయి. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, ఉత్సవ ఏర్పాట్లపై అభిప్రాయాలు చెప్పవచ్చు. సమస్యలను కూడా తెలియజేయవచ్చు అని కలెక్టర్ చెప్పారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన వెంటనే ఒక ప్రశ్న వస్తుంది. "ఏమైనా అసౌకర్యాలున్నాయా?" అని అడుగుతుంది. దానికి సమాధానం ఇచ్చి, సబ్మిట్ చేయాలి. వాయిస్ రికార్డ్ ద్వారా కూడా సమస్యను చెప్పవచ్చు. "88855 92974 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలను చెప్పవచ్చు" అని కలెక్టర్ తెలిపారు. సాంకేతికత సహాయంతో సామాన్య భక్తులకు కూడా మంచి అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేశామన్నారు.

# ఏపీలో కొత్త రైల్వే స్టేషన్.. ఎన్నో ఏళ్ల కల నెరవేరింది..

## ఈ స్టేషన్ మీదుగా కొత్తగా రెండు రైల్వే లైన్లు


అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో ఒంగోలు, దొనకొండ మధ్య కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీపీఆర్ తయారీకి ఆదేశించడంతో జిల్లా వాసుల్లో ఆశలు చిగురించాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే పొదిలి రైల్వే స్టేషన్ ముఖ్యమైన జంక్షన్‌గా మారుతుంది. అలాగే నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు రైల్వే లైన్లు పూర్తయితే ప్రకాశం జిల్లా రూపురేఖలు మారతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్త రైల్వే ప్రాజెక్ట్ తెరపైకి వచ్చింది.. కేంద్రం నుంచి డీపీఆర్‌పై కదలిక రావడంతో ప్రకాశం జిల్లా వాసుల్లో ఆశలు చిగురించాయి. ప్రకాశం జిల్లా ఒంగోలు, దొనకొండ మధ్య కొత్త రైల్వే లైన్ ప్రతిపాదనలు ఎప్పటి నుంచో ఉన్నాయి.. అయితే ఆ ప్రాజెక్ట్ ముందుకు సాగలేదు. అయితే తాజాగా ఈ కొత్త రైల్వే కోసం డీపీఆర్ (డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) తయారు చేయాలని కేంద్రం చెప్పింది. దీంతో ఆ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే జిల్లా రూపురేఖలు మారతాయంటున్నారు. పొదిలి రైల్వే స్టేషన్ ఒక ముఖ్యమైన కూడలిగా మారుతుంది.ఇప్పటికే నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. పొదిలి కొత్త రైల్వే స్టేషన్కూడా దాదాపుగా సిద్ధమైంది. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత పనుల్లో వేగం పెరిగింది. అలాగే స్థల సమస్యలను పరిష్కరించారు.. కనిగిరి వరకు పనులు దాదాపుగా పూర్తయ్యాయి. వచ్చే ఏడాది జనవరి నుండి దర్శి స్టేషన్ వరకు రైళు తిప్పుతామని అధికారులు చెప్పారు. ఇప్పటికే డెమో రైళ్లు నడిపారు. ఒంగోలు - దొనకొండ రైల్వే లైన్ పూర్తయితే పొదిలి మెయిన్ జంక్షన్ అవుతుంది అంటున్నారు. ఒంగోలు-దొనకండ మార్గం 87 కిలోమీటర్ల మేర ఉంటుంది. ఈ రైల్వే ట్రాక్ పొదిలి, చీమకుర్తి మీదుగా వెళ్తుంది. దీనితో జిల్లాలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలు కలుస్తాయి. మూడు రైల్వే మార్గాలు పొదిలి జంక్షన్‌లో కలుస్తాయి. పొదిలి పట్టణం జిల్లాకు నడిబొడ్డుగా కూడా ఉంది. ఇక్కడి నుండి అన్ని ప్రాంతాలకు



రోడ్డు మార్గం ఉంది. కాబట్టి, ఇక్కడి నుండి రైలు లేదా రోడ్డు ద్వారా ఎక్కడికైనా వెళ్ళవచ్చు. భౌగోళికంగా చూస్తే పొదిలి అన్ని ప్రాంతాలకు దగ్గరగా ఉంది.నడికుడి-శ్రీకాళహస్తి కొత్త రైల్వే మార్గం పనులు శరవేగంగంగా సాగుతున్నాయి. ప్రస్తుతానికి కనిగిరి వరకు పనులు ముగింపు దశకు వచ్చాయి. ఆ తర్వాత పామూరు మీదుగా ఉదయగిరి వైపు వెళుతుంది.. అలా నెల్లూరు జిల్లాను దాటుకుని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వరకు రైల్వే లైన్ పూర్తి చేయనున్నారు. ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి తిరుమలకు వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉంటుంది.. ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది అంటున్నారు. ఒంగోలు-దొనకొండ కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే ఒంగోలు నుంచి పశ్చిమ ప్రాంతంపై వెళ్లే వారికి వీలుగా ఉంటుందని చెబుతున్నారు. ఈ రెండు రైల్వే లైన్‌లు అందుబాటులోకి వస్తే కనుక ప్రకాశం జిల్లా మీదుగా నాలుగు రైల్వే లైన్‌లు అందుబాటులో ఉన్నట్లు లెక్క అంటున్నారు.

# ఏపీలో రైళ్లు వెళ్లేందుకు పొడవైన సొరంగం..

## ఈ రూట్‌లో రూ.470 కోట్లతో, ఆ రెండు జిల్లాలకు మహర్దశ



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త రైలు మార్గం ప్రారంభమైంది! దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా 7.5 కిలోమీటర్ల పొడవైన సొరంగం నిర్మించారు. నెల్లూరు, అన్నమయ్య జిల్లాల సరిహద్దుల్లోని ఈ మార్గం సరుకు రవాణాకు ఎంతో ఉపయోగపడుతుంది. త్వరలోనే ప్యాసింజర్ రైళ్లు కూడా నడవనున్నాయి. ఈ రైలు మార్గం రాయలసీమ, కోస్తా ప్రాంతాలను కలుపుతూ ప్రయాణికులకు కొత్త అనుభూతిని అందించనుంది. ఈ రైలు మార్గం వెనుక ఎన్నో ఏళ్ల కృషి ఉంది.ఏపీలో కొత్త రైల్వే లైన్‌లో రైళ్ల రాకపోకల కోసం సొరంగం నిర్మించారు. దక్షిణాదిలో తొలిసారిగా ఏకంగా 7.5 కి.మీ. రైల్వే సొరంగం తవ్వారు. నెల్లూరు, అన్నమయ్య జిల్లాల సరిహద్దుల్లో అతి పొడవైన రైల్వే సొరంగం ఉంది. ఓబులవారిపల్లె నుంచి కృష్ణపట్నం వరకు 113 కి.మీ రైల్వే లైన్‌ను సరకు రవాణా రైళ్ల కోసం నిర్మించారు.. దీనికి రూ.2 వేల కోట్లు ఖర్చు చేశారు. 2019 సెప్టెంబర్ 1న అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈ రైలు మార్గాన్ని దేశానికి అంకితం చేశారు. త్వరలోనే ప్యాసింజరు రైళ్లను కూడా నడపడానికి ప్రణాళికలు చేస్తున్నారు.ఈ రైల్వే లైన్ కోసం చిట్వేలి, రాపూర్ మండలాల్లోని వెలుగొండ అడవుల్లో చెర్లోపల్లి దగ్గర 7.5 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని నిర్మించారు. దీనికి రూ.470 కోట్లు ఖర్చు అయింది. ఈ మార్గంలో రోడ్లు, చెరువులు, కుంటలు, వంకలు దాటడానికి 15 పెద్ద వంతెనలు, 120 చిన్న వంతెనలు కట్టవలసి వచ్చింది. ఈ ప్రాజెక్టు మొత్తం విలువ రూ.2 వేల కోట్లు. 2019లో అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు దీనిని జాతికి అంకితం చేశారు. అయితే ఈ రూట్‌లో ప్యాసింజర్ రైళ్లు కూడా త్వరలో నడుస్తాయి.రెవెన్యూ ఆఫీసుల చుట్టూ ప్రజలు తిరగాలా.. చంద్రబాబు సీరియస్‌నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం-ఓబులవారిపల్లె రైల్వే లైన్ డీజిల్ ఇంజిన్లతో నడిచే గూడ్స్ రైలు ప్రయాణిస్తున్నాయి. 2019 నుంచి రైళ్లు పట్టాలెక్కాయి. ముందుగా కృష్ణపట్నం-ఓబులవారిపల్లె రైల్వే లైన్‌లో డీజిల్ ట్రాక్షన్ సక్సెస్ అయింది. మొదటగా పోర్టు నుంచి 40 బోగీలతో గూడ్స్ రైలు బయలుదేరింది. కృష్ణపట్నం పోర్ట్ కంపెనీ, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, రైల్వే మంత్రిత్వ శాఖ కలిసి ఒక రైల్వే ప్రాజెక్టును పూర్తి చేశాయి. ఈ ప్రాజెక్టును 2002లో వాజపేయి ప్రభుత్వంలో వెంకయ్యనాయుడు ప్రతిపాదించారు. దీనికి 2004లో అనుమతులు లభించాయి. 94.7 కిలోమీటర్ల మేర రూ.1900 కోట్ల వ్యయంతో రైల్వే లైన్ నిర్మాణం జరిగింది. 2019 ఫిబ్రవరి 21న ఈ లైన్‌ను ప్రారంభించారు. రాయలసీమ, కోస్తా ప్రాంతాలను కలుపుతూ కడప జిల్లాలోని ఓబులవారిపాలెం వైపు వెలుగొండలో ఈ టన్నెల్ ఉంది. ఈ రైల్వే లైన్ ద్వారా ముడి సరుకు రవాణాతో పాటు ప్యాసింజర్ రైళ్లు కూడా నడుస్తాయి.

# Fix Bengaluru Roads by Oct 31 or Face Action: CM Siddaramaiah Warns Officials

Bengaluru, India's tech capital, has long carried two reputations: a city of innovation - and a city of potholes. On Saturday, Chief Minister Siddaramaiah drew a hard line, giving officials of the Greater Bengaluru Authority just one month to patch the city's battered roads. Miss the deadline, he warned, and Chief Engineers themselves will be held accountable.The stakes are high. The government has poured ?750 crore into the repairs, but the numbers tell the story of how deep the problem runs: 6,000 potholes fixed, nearly 8,000 still gaping open. "I will hold two meetings in the coming month to monitor progress," Siddaramaiah said, leaving no room for excuses.Standing firmly at his side, Deputy Chief Minister DK Shivakumar raised the bar even higher, naming October 31 as the non-negotiable finish line. He revealed that a map of 10,000 potholes had been created with help from citizens and police, and that officers would now be tasked with maintaining records and ensuring quick responses to complaints. After the monsoon ends, he added, a



longer-term plan would be drawn up to rescue the city's roads from chronic collapse.The urgency comes not just from politics but from public fury. Bengaluru's residents, weary of dodging craters, have been speaking out louder than ever. BlackBuck CEO Rajesh Yabaji openly mused about leaving Bellandur's Outer Ring Road, while the Peenya Industries Association warned of companies shifting to neighboring states with better infrastr ucture.Shivakumar did not shy away from the spotlight. "There are potholes in every city," he said, "but only Bengaluru makes headlines because our media is free and bold enough to highlight them." His words were both an admission and a deflection.And then, in a moment that revealed his personal touch, Shivakumar spoke of home: "I was born here, I will live here, and I will die here. My only priority is to empower the people of this soil."For now, Bengaluru waits - watching the calendar tick toward October 31. Will the government finally deliver smoother roads, or will the potholes outlast yet another promise?

## President Poudel On Nepal's Interim Govt: "Consensus Was Only Way Forward"



Nepal President Ram Chandra Poudel has called for continued support from friendly nations as the country navigates its current challenges, emphasizing that the interim government, formed for six months, was established by consensus. "There was no alternative but to constitute a council of ministers from the existing House of Representatives," Poudel said. He urged citizens and political stakeholders to heed the call of Gen Z protesters to end corruption and implement meaningful reforms.Recent student-led protests left 72 people dead, ultimately leading to Prime Minister KP Sharma Oli's resignation and the dissolution of Parliament. In an unprecedented move, the younger generation selected Sushila Karki, Nepal's first woman chief justice, as interim Prime Minister, reflecting widespread public anger and a demand for generational change.Addressing the nation on Constitution Day, Poudel said Nepal has embarked on a new path with renewed dreams. "I firmly believe that the new people's mandate will further institutionalize democracy and guide the future course of the country," he stated.He added that the interim government aims to reconstruct national losses, complete elections within six months, and transfer power to the people's representatives. "This is now the main responsibility of all Nepalese. Let us all understand that this step was taken by consensus, as there was no other way to form a council of ministers from the existing House of Representatives," Poudel said. He called on political parties, administrative bodies, think tanks, and citizens to ensure the success of the upcoming elections through coordination and cooperation, without prejudice or conflict.He reflected on the circumstances that placed him in a position to manage the political vacuum, stating, "With everyone's understanding, coordination, and cooperation, we have been able to handle this challenging situation. Together, we acted in accordance with the spirit of democracy, the Constitution, the new generation's call for change, and the people's aspirations."Marking the 10th Constitution Day, Poudel offered condolences to those who died in past democratic struggles and the youth-led demonstrations of September 8 and 9. The interim government has recognized 59 students and other civilians who perished during the protests as martyrs.Expressing sorrow over the loss of life, property, businesses, and heritage, Poudel said, "As a guardian of children, I feel the pain of parents who lost their young ones, and as a guardian of the nation, I feel the country's loss of its talented youth."He acknowledged the aspirations of protesters, noting that their demand for stability and a better future reflects the true spirit of democracy. Drawing parallels to his own political journey that began at age 17 in 1960, Poudel emphasized that collective understanding and cooperation have allowed the political vacuum post-September 9 to be managed in line with democratic principles.Looking ahead, Poudel stated that the country's roadmap rests on good governance, ending malpractices, creating employment opportunities, ensuring environmental sustainability, and delivering social justice.

## UP Govt Will Not Tolerate Lawlessness, Says Deputy CM Brajesh Pathak

Uttar Pradesh Deputy Chief Minister Brajesh Pathak has vowed to take decisive action against criminals following a shooting incident at Bollywood actress Disha Patani's home. He stressed that under BJP governance, law enforcement will be stringent. Two suspects were killed in a police encounter, and others were arrested, highlighting the Yogi Adityanath government's zero tolerance for lawlessne ss.During the Namo Yuva Run in Bareilly, organised by the BJP Yuva Morcha, Pathak addressed participants as the chief guest. The five-kilometre marathon saw nearly 10,000 children participate. It began at the Sports Stadium, passed through IVRI Gate, and concluded back at the stadium.Pathak took the opportunity to criticise opposition leaders during his address. He labelled Congress MP Rahul Gandhi as a "confused leader," suggesting that Gandhi lacks clarity in his objectives and stance. This indecisiveness was described as his major weakness by Pathak.The deputy CM also targeted Samajwadi Party chief Akhilesh Yadav. He claimed that whenever the SP governed Uttar Pradesh, 'jungle raj' prevailed. Pathak accused Yadav of allowing mafia and goons to operate fearlessly and questioned his failure to maintain law and order during his tenure.The marathon event awarded cash prizes to winners: ?5100 for first place, ?3100 for second, and ?2100 for third. Additionally, three participants received ?1000 each as consolation prizes. All runners were given T-shirts and certificates for their participation.BJYM Metropolitan President Aman Saxena and regional sports officer Chanchal Mishra managed event arrangements. They ensured refreshments,



water, and medical facilities were available for all participants throughout the event.Pathak highlighted Seva Pakhwada, observed from September 17 to October 2, which includes various public service programmes like marathons across India. He noted that Prime Minister Modi's initiatives have inspired youth involvement in politics and nation-building efforts.The deputy CM emphasised that under BJP rule, criminals are either imprisoned or expelled from Uttar Pradesh. This statement underscores the government's commitment to maintaining law and order in the state.

## In this context, the External affairs ministry of India has reacted to this matter, and here is what they had to say about the same.

The Supreme Court of India has expressed concern over selective leaks from the preliminary inquiry report of the Air India Flight AI171 crash in June 2025, stressing the importance of maintaining confidentiality until the investigation is complete. The crash occurred shortly after takeoff from Ahme dabad airport, resulting in 260 fatalities.Advocate Prashant Bhushan, representing the petitioners, pointed out that the five-member investigation team included three members from the DGCA, which could represent a conflict of interest as the regulator's role is also under scrutiny. Bhushan questioned how DGCA officials could impartially probe their own organisation.Bhushan also criticised media narratives that prematurely blamed pilot error, claiming selective leaks from the preliminary report led to misinterpretation. International media reportedly seized on a cryptic reference suggesting pilot error, which Justice Surya Kant called "unfortunate." The court stressed that confidentiality must be maintained until the investigation concludes.Justice Kant also addressed



Bhushan's request to release the Flight Data Recorder (FDR), advising against premature disclosure, stating, "It's not advisable to release [at this point]."The PIL, filed by Safety Matters Foundation, claims that withholding Digital Flight Data Recorder (DFDR) outputs and Cockpit Voice Recorder (CVR) transcripts undermines public trust in aviation safety and violates India's obligations under Interna tional Civil Aviation Organization (ICAO) standards.The petition highlights documented system anomalies, including fuel switch defects and electrical faults, and criticises premature attribution of the crash to pilot error. It argues that Annex 13 of the Chicago Convention mandates independent investigations focused on prevention rather than assigning blame.The petition contends that selective inquiry violates citizens' rights to life and safety under Article 21 of the Constitu tion.Justice Kant observed that irresponsible media reports blaming pilots before official findings were released could create baseless narratives, emphasizing the need for careful handling of sensitive aviation data.Another PIL seeks the suspension of Air India's Boeing fleet until safety audits are conducted. Separately, two doctors wrote to the Chief Justice of India, urging suo motu action regarding victim compensation and a thorough investigation into the crash cause.In August, Justice Kant's bench dismissed a PIL seeking an independent probe into Air India's safety checks post-crash, allowing liberty to file a writ later. The Court has now issued notice for a limited prayer seeking a free, fair, and impartial investigation by an expert body.

# BEST Enhances Bus Services For Mahalaxmi Temple Visitors During Navratri 2025



The Brihanmumbai Electric Supply and Transport Undertaking (BEST) has announced the operation of extra buses to the Mahalaxmi Temple during Navratri. This service will run from September 22 to October 1, 2025. The additional buses aim to accommodate the surge in devotees visiting the temple for the nine-day festival. Adjustments in timings and frequency are made to align with peak hours, ensuring smooth transportation for pilgrims.During Navratri, several key routes will have extra buses connecting different parts of Mumbai to the Mahalaxmi Temple. These routes include J. Mehta Marg to Kurla Station (West), Walkeshwar to P. Thakre Udyan (Sewree), Wadala Depot to Breach Candy Hospital, Byculla Station (West) to Breach Candy Hospital, S.G.M. Chowk (Satrasta) to Breach Candy Hospital, Mumbai Central Depot to Electric House, Colaba Bus Station to Santacruz Depot, Mumbai Central Depot to Shivaji Nagar Depot, and P. Thakre Udyan (Sewree) to Mahalaxmi Temple.The Mumbadevi Temple commenced its Navratri celebrations with Mangala Aarti at 5:30 am on Monday. Devotees were welcomed for darshan following this ritual. The Ghatasthapana ceremony took place between 7 am and 8 am. Meanwhile, the Mahalaxmi Shrine will remain open daily from 5:30 am until 10 pm throughout the festival period.Special events are planned during Navratri at these temples. On Panchami, which falls on Friday, September 26, a Deepotsav will be held from 6:00 pm to 6:30 pm. Additionally, on Navami, Wednesday, October 1, a Chandi Mahayagya is scheduled from 10:00 am to 5:30 pm.Hemant Jadhav, manager of Mumbadevi Temple, stated that 21 pujaris will perform the Chandi Path daily during the festival. He assured that all necessary security measures are in place for a peaceful celebration. Jadhav encouraged devotees to visit Mumbadevi Temple in large numbers without fear and seek blessings from Mata Mumbadevi.The additional bus services provided by BEST aim to facilitate easy travel for devotees attending prayers and celebrations at Mahalaxmi Temple during Navratri from September 22 to October 1, 2025.

# Banu Mushtaq Inaugurates Mysuru Dasara 2025, Performs Puja at Chamundeshwari Temple

Renowned author and Booker Prize winner Banu Mushtaq inaugurated the Mysuru Dasara festival 2025 by offering flowers and prayers to Goddess Chamu ndeshwari at the hill temple. She was accompanied by Karnataka Chief Minister Siddaramaiah and other dignitaries, and also participated in the Mahamangalarati before commencing the celebrat ions.Her participation in the puja, in line with Hindu traditions, was seen as a strong response to critics who had questioned her appointment as the inaugurator of the state's most iconic cultural festival.After the inauguration, Banu Mushtaq described the invitation as a great honour, recalling how a friend had once spoken of taking her to the temple. "Today, it was the government that gave me this opportunity, and I am deeply grateful," she said.She also expressed hope that Mysuru Dasara would be recognised worldwide as a festival of peace and harmony, spreading the fragrance of unity far beyond India's borders.Banu Mushtaq's selection as inaugurator drew criticism from opposition leaders, especially BJP MP Pratap Simha, who questioned her faith in Sanatan traditions and idol worship. The BJP even took the matter to court, challenging the Siddaramaiah-led government's decision.Unfazed, Mushtaq embraced tradition by performing rituals at Chamundeshwari Temple, making it clear that she respected the customs associated with the festival.

# Indian ministry reacts to U.S. H-1B Rules




The Donald Trump administration in the United States has communicated that the H1B visa fee has been amplified to 100K dollars. This comes as a rude shock to the Indian skilled workers community in the country.In this context, the External affairs ministry of India has reacted to this matter, and here is what they had to say about the same.The Government has seen reports related to the proposed restrictions on the US H1B visa program. The full implications of the measure are being studied by all concerned, including by Indian industry, which has already put out an initial analysis clarifying some perceptions related to the H1B program. Industry in both India and the US has a stake in innovation and creativity and can be expected to consult on the best path forward. Skilled talent mobility and exchanges have contributed enormously to technology development, innovation, economic growth, competitiveness and wealth creation in the United States and India.Policy makers will therefore assess recent steps taking into account mutual benefits, which include strong people-to-people ties between the two countries.This measure is likely to have humanitarian consequences by way of the disruption caused for families. Government hopes that these disruptions can be addressed suitably by the US authorities.

# Trump H-1B Shock: Marriages Getting Canceled?




The President of United States, Donald Trump has officially communicated that the new H1B fee structure will be hiked to 100K dollars. This is showing significant impact on the Indian community in the United States, and it is also reported that several marriages are getting cancelled for this reason.The sudden announcement of a US$100,000 H-1B visa fee by the Trump administration has caused widespread panic among Indian visa holders in the U.S. The policy, revealed just days before the September 21 deadline, left many confused and fearful about whether it would affect their ability to travel or return.One major impact has been on weddings. Several Indians who had planned to travel to India for their own marriages or family weddings have postponed or cancelled the events. Some were worried they might not be able to return to their jobs in the U.S., while others faced uncertainty about whether they would need to pay the steep new fee.Alongside marriages, travel for festivals like Diwali has also been cancelled. Airlines and airports reported last-minute ticket cancellations, and tech companies even advised H-1B and H-4 visa holders abroad to return quickly before the new rules take effect.The Indian government expressed concern, saying such sudden policy shifts disrupt families and create emotional distress. Though later clarifications said the new fee applies only to fresh applications, many believe the damage is already done, as panic forced people to change life-changing plans overnight.

# H-1B Visa Fiasco: What Are Early Repercussions?




The Donald Trump administration in the United States delivered a brutal shock to the Indian community by imposing 100K dollar fee on H1B Visa entries.The recent decision by the U.S. government to raise the H-1B visa fee to $100,000 (about ?88 lakhs) has left many Indians shocked and heartbroken. For thousands of young professionals working in America, this sudden hike has not only created financial stress but also disrupted their personal lives.Several Indians who had planned to travel home for weddings, engagements, or religious events are now being forced to cancel or postpone them. Social media is filled with emotional posts from families who feel helpless.Some parents in India are upset as their children cannot attend important family functions. On Reddit and other platforms, many H-1B workers have shared stories of missing weddings or being unable to see their loved ones.The fear is that if they leave the U.S., they may not be able to return without paying the heavy fee. This has created panic among those waiting for visa stamping or planning short visits.However, reports suggest that the fee mainly applies to new H-1B applications and may not affect those who already hold valid visas or renewals. Still, the uncertainty has caused widespread confusion and stress.For many Indians, the dream of working in the U.S. now feels like a burden, with family bonds and personal happiness being the biggest casualties.







# రైవలరీ' అంటూ మీ ఇజ్జత్ తీసుకోవద్దు!: సూర్యకుమార్ యాదవ్



ప్రస్తుతం ఆసియా కప్ 2025 ఉత్సాహం మంచి ఊపు మీదుంది. టీమిండియా ఇప్పటివరకు టోర్నమెంట్‌లో అజేయంగా ఉంది. భారత జట్టు ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. భారత ఆటగాళ్లు మంచి ఫామ్‌లో ఉన్నారు. గ్రూప్ దశలో పాకిస్తాన్ ను అవమానించిన తర్వాత సూపర్-4లో కూడా భారత్ వారికి మట్టి కరిపించింది. పాకిస్తాన్ అహంకారం పూర్తిగా నాశనమైంది. ఆసియా కప్ 2025 సూపర్-4 మ్యాచ్‌లో పాక్ జట్టుపై భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. పాకిస్తాన్ భారత్‌కు 172 పరుగుల లక్ష్యం ఇచ్చింది. టీమిండియా 18.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. భారత్ విజయం సాధించిన అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఓ కీలక ప్రకటన చేశాడు.క్రికెట్‌లో భారత్-పాకిస్తాన్ రైవలరీని అత్యంత గొప్పగా భావిస్తారు. కానీ ఇప్పుడు రెండు దేశాల మధ్య ఎలాంటి రైవలరీ లేదని సూర్య స్పష్టం చేశాడు. దీనికి గల కారణాన్ని కూడా ఆయన వివరించారు.పాకిస్తాన్‌ను ఓడించిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. 'మీరు ఇకపై రైవలరీ గురించి అడగడం ఆపాలి. ఒకవేళ రెండు జట్లు 15-20 మ్యాచ్‌లు ఆడి, స్కోర్ లైన్ 7-7 లేదా 8-7 అయితే దాన్ని మీరు రైవలరీ అంటారు. కానీ స్కోర్ లైన్ 10-1 లేదా 13-0 అయితే, నాకు కరెక్ట్ స్టాట్స్ తెలియదు, కానీ ఇది ఇకపై రైవలరీ కాదు.' అని సూర్యకుమార్ యాదవ్ పాకిస్తాన్ గాలి తీసినంత పని చేశాడు.టీమిండియా పాకిస్తాన్ జట్టును గత అన్ని ఫార్మాట్లలో ఆడిన 7 మ్యాచ్‌లలో ఓడించింది. ప్రస్తుతం పాకిస్తాన్ క్రికెట్లో భారత్ కంటే చాలా వెనుకబడిం ఉంది. వారి జట్టు టీమిండియాకు ఏ మాత్రం దగ్గరగా లేదు. ఈ విషయం గణాంకాల ద్వారా రుజువవుతోంది. అయితే పాకిస్తాన్ జట్టుకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడడం మాత్రం బాగా తెలుసు.. కానీ ఆడే సమయానికి వారు తేలిపోతారు. సూపర్ 4లో పాకిస్తాన్‌ను ఓడించిన తర్వాత టీమిండియా మళ్లీ వారితో కరచాలనం చేయలేదు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌పై ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు ఆసియా కప్‌లో భారత్ తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 24న బంగ్లాదేశ్‌తో జరగనుంది.

# పాక్ కవ్వింపులు నచ్చలేదు: అభిషేక్ శర్మ



పాకిస్థాన్ ఆటగాళ్ల కవ్వింపులు తనకు నచ్చలేదని, దాంతోనే వారిపై విరుచుకుపడ్డానని టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ తెలిపాడు. కారణం లేకుండా తమ దగ్గరకు వచ్చి వాగ్వాదానికి దిగడం తనకు కోపం తెప్పించిందని, బ్యాట్‌తోనే వారికి బదులిచ్చాని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు.ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన సూపర్-4 పోరులో సమష్టిగా రాణించిన భారత్ 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసిన విషయం తెలిసిందే.ఈ టోర్నీలో పాకిస్థాన్‌ను భారత్ ఓడించడం ఇది రెండోసారి. ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ(39 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 74) విధ్వంసకర హాఫ్ సెంచరీతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. పాకిస్థాన్ బౌలర్లను చెడుగుడు ఆడాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.ఈ సందర్భంగా మాట్లాడిన అభిషేక్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఈ రోజు సాధారణంగానే ఉంది. పాకిస్థాన్ ఆటగాళ్లు కారణం లేకుండా మా దగ్గరకు వచ్చి కవ్వింపులకు దిగడం నాకు అస్సలు నచ్చలేదు. దాంతోనే నేను వారిపై బ్యాట్‌తో విరుచుకుపడ్డాను. జట్టు కోసం గెలవాలనుకున్నాను. శుభ్‌మన్ గిల్‌తో కలిసి స్కూల్ రోజుల నుంచి ఆడుతున్నా. కలిసి ఆడటం ఇద్దరికీ ఇష్టమే. ఈ రోజు జోడీగా మా సత్తా చూపించాలనుకున్నాం.అనుకున్నట్లుగానే మా నుంచి అద్భుతమైన భాగస్వామ్యం వచ్చింది. శుభ్‌మన్ గిల్ ఆడిన తీరు నాకు బాగా నచ్చింది. ఎవరైనా ఇలా ఆడుతున్నారంటే అది జట్టు మద్దతు వల్లే సాధ్యమవుతోంది. టీమిండియా మేనేజ్‌మెంట్ నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించడం వల్లే నేను రాణించగలుగుతున్నాను. నేను చాలా కష్టపడి ప్రాక్టీస్ చేశాను. ఒకవేళ అది నా రోజు అయితే.. నా జట్టుకు విజయాన్ని అందిస్తాను.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు.

# కల్యాణ్ దాసరి, ఎస్.జె.సూర్య వైల్డ్ టచ్




డిఫరెంట్ కథలతో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న యువ దర్శకుడు ప్రశాంత్ వర్మ మరోసారి ఆడియెన్స్ ను ఎట్రాక్ట్ చేసే అప్డేట్ ఇచ్చాడు. తెలుగు సూపర్ హీరో సినిమాలకు కొత్త జోష్ ఇచ్చిన ఈ దర్శకుడు ఇప్పుడు అధిరాతో మరో భారీ ప్రాజెక్ట్‌ని ముందుకు తీసుకువస్తున్నాడు. హనుమాన్ సెన్సేషన్ తర్వాత పివిసియులో వస్తున్న ఈ సినిమా మీద ఊహించని రేంజ్‌లో ఆసక్తి పెరిగింది.ఇక లేటెస్ట్ గా విడుదలైన పోస్టర్ మాత్రం సినిమా క్రేజ్‌ని రెట్టింపు చేసింది. హీరోగా కల్యాణ్ దాసరి ఎంట్రీ ఈ సినిమాకి హైలైట్ అవుతుండగా, విలన్‌గా ఎస్.జె. సూర్య లుక్ ఇప్పటికే వైరల్ అయింది. రాక్షసపు కొమ్ములతో, కర్కశమైన చూపుతో కనిపించిన అతని రూపం ఆడియన్స్‌కి షాక్ ఇచ్చింది. మరోవైపు కల్యాణ్ దాసరి సూపర్ హీరో గేర్‌లో పవర్‌ఫుల్ లుక్‌తో నిలబడి ఉండటం, మెరుపులు, అగ్నిపర్వతం బ్యాక్‌డ్రాప్‌లో ఉండటం పోస్టర్‌ని హై రేంజ్ విజువల్‌లా మార్చేశాయి.రెగ్యులర్ ఫస్ట్ లుక్ తరహాలో అనిపించకుండా, మంచి చెడు పోరాటం ఎలా ఉండబోతోందో ఈ పోస్టర్‌నే స్పష్టంగా చూపించింది. సోషల్ మీడియాలో ఇది హాట్ టాపిక్ అవుతుండగా, యూత్‌లో మాత్రం పెద్ద ఎక్స్‌పెక్టేషన్ క్రియేట్ అవుతోంది. ఇప్పటికే అభిమానులు అధిరా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని కౌంట్‌డౌన్ స్టార్ట్ చేసినట్టే ఫీల్ ఇస్తోంది.ఈ చిత్రానికి శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహిస్తుండగా, నిర్మాత రివాజ్ రమేష్ దుగ్గల్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ శివేంద్ర, హనుమాన్లో అద్భుత విజువల్స్ ఇచ్చిన ఆయన మళ్లీ ప్రశాంత్ వర్మతో కలిసాడు. మ్యూజిక్ డైరెక్టర్‌గా శ్రీచరణ్ పాకాల అందిస్తున్న బీజీఎం కూడా సినిమాకి మేజర్ అసెట్ కానుంది.సెట్ డిజైన్స్ విషయంలోనూ, విజువల్ ఎఫెక్ట్స్ విషయంలోనూ హాలీవుడ్ స్టైల్ అప్రోచ్ తీసుకుంటున్నారని సమాచారం. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీ నాగేంద్ర తంగాల రూపొందిస్తున్న సెట్‌లు ఇప్పటి వరకే ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాయి. యాక్షన్ సీన్స్ కూడా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో ప్లాన్ అవుతున్నాయి. మొత్తానికి అధిరాతో కల్యాణ్ దాసరి పవర్ఫుల్ సూపర్ హీరోగా గుర్తింపు తెచ్చుకోవడం ఖాయం అనిపిస్తోంది. సూర్య పవర్ఫుల్ విలన్ గా ఎనర్జీ ఇస్తుండగా, ప్రశాంత్ వర్మ విజన్‌తో ఈ సినిమా కొత్త లెవెల్‌లోకి వెళ్లబోతోంది. ఇప్పుడే ఈ రేంజ్‌లో బజ్ ఉంటే, టీజర్, ట్రైలర్ వస్తే అధిరా పైన క్రేజ్ మరో లెవెల్ కు వెళ్లడం ఖాయం.

# అక్కడ రీ లాంచ్ కోసం ట్రై చేస్తోందా?




దక్షిణాది చిత్ర పరిశ్రమలో అందాల త్రిష అగ్ర తారగా కొనసాగింది. తెలుగు, తమిళ భాషల్లో తిరుగులేని నాయికగా ఎదిగింది. దాదాపు ఆ రెండు భాషల్లో స్టార్ హీరోలందరి సరసన నటించింది. కొన్ని మలయాళ, కన్నడ చిత్రాల్లోనే మెరిసింది. కానీ బాలీవుడ్ లో మాత్రం అమ్మడు ఫెయిలైంది. అక్కడ ఒక్క సినిమాతోనే కెరీర్ ని ముగించాల్సి వచ్చింది. సరిగ్గా 15 ఏళ్ల క్రితం కట్టామిట్టా చిత్రంతో బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. అదే తొలి సినిమా..చివరి సినిమాగా చెప్పుకోవాలి. ఆ తర్వాత మళ్లీ మరో హిందీ సినిమాలో నటించలేదు. తాను కూడా అక్కడ పరిశ్రమను ఆ సమయంలో పెద్దగా సీరియస్ గా తీసుకోలేదు.తెలుగు, తమిళ భాషల్లో బిజీగా ఉండటంతో బాలీవుడ్ ని లైట్ తీసుకుంది. అలా హిందీ పరిశ్రమలో తన ముద్ర వేయలేకపోయింది. కానీ అక్కడా రాణించాలనే కోరిక మాత్రం ఇప్పటికీ పదిలంగానే ఉంది. ఈ నేపథ్యంలోనే అమ్మడు మరోసారి బాలీవుడ్ లో రీ-లాంచ్ ప్రయత్నాల్లో ఉన్నట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం మొదలైంది. కొన్ని రోజులుగా చెన్నై టూ ముంబై ఫ్లైట్ జర్నీలు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఓ ప్రముఖ మీడియా సంస్థతో రెగ్యుల ర్ గా టచ్ లో ఉంటుందిట. అలాగే పాత పరి చయాలు, స్నేహితులకు టచ్ లోకి వెళ్లినట్లు వార్తలొస్తున్నాయి.ప్రస్తుతం త్రిష చేతిలో ఉన్నది రెండు సినిమాలే. చిరంజీవి హీరోగా నటిస్తోన్న విశ్వంభరలో నటిస్తోంది. కోలీవుడ్ లో కరుప్పులో నటిస్తోంది. ఇవి తప్ప కొత్త సినిమాలు వేటికి కమిట్ అవ్వలేదు. అయితే ఈ రెండు భాషల్లోనూ అవకాశాలు వస్తున్నా? మంచి పారితోషికం ఆఫర్ చేస్తున్నా త్రిష మాత్రం కమిట్ అవ్వడం లేదు. సెలక్టివ్ గా వెళ్తోం ది. కథ, పాత్రలు నచ్చితే తప్ప సైన్ చేయడం లేదు. మీడియం రేంజ్, టైర్ 2 హీరోలతో మంచి అవకాశాలు వచ్చినా అంగీకరించడం లేదు. కేవలం స్టార్ హీరోలతో ఛాన్సులొస్తేనే పరిశీలిస్తుంది.ఇదే ఏడాది ఇప్పటికే మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల మధ్యలోకి వచ్చింది. విదాముయార్చీ, గుడ్ బ్యాడ్ అగ్లీలో అజిత్ కు జోడీగా నటించిన సంగతి తెలిసిందే. రీసెంట్ రిలీజ్ తగ్ లైఫ్‌లో కమల్ హాసన్ కి జోడీగా నటించింది. కానీ ఈ సినిమాలేవి బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో సక్సెస్ కూడా అనివార్యమైన సమయం ఇది. అందుకు రెడీగా ఉన్న చిత్రం విశ్వంభర మాత్రమే. ఇప్పటికే రిలీజ్ అవ్వాల్సిన సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జాప్యం కారణంగా ఆలస్యమవుతోంది. ఈ సినిమా హిట్ తోనైనా బౌన్స్ బ్యాక్ అవుతుందేమో చూడాలి.

# ఇండస్ట్రీలో ఆ హీరో ఎంత క్లోజ్ అంటే?



హలో తో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించిన బ్యూటీ కల్యాణి ప్రియదర్శన్. తొలి సినిమాతోనే అమ్మడు విమర్శకుల ప్రశసంలందుకుంది. కానీ అవకాశాలు అందుకోవడంలో మాత్రం విఫలమైంది. హలో తర్వాత తమిళ, మలయాళ చిత్రాలకే పరిమితమైంది. అక్కడ మాత్రం బాగానే సక్సెస్ అయింది. కానీ గ్రాండ్ విక్టరీ మాత్రం తాజాగా సొంతం చేసుకుంది. లోక యాప్టర్ 1 తో అమ్మడు భారీ విజయం అందుకోవడంతో సౌత్ లో కల్యాణీ పేరు మారుమ్రో గిపోతుంది. ఇటీవల రిలీజ్ అయిన ఈ సినిమా వందల కోట్ల వసూళ్లు సాధించడంతో? ట్రెండింగ్ బ్యూటీగా మారింది.సోలో సక్సెస్ అమ్మడికి ప్రత్యేకమైన ఇమేజ్ ని తెచ్చి పెట్టింది. దీంతో అమ్మడు నటిగా మరింత బిజీ కానుందని తెలుస్తోంది. తెలుగులో కొత్త అవకాశాలు అందుకోవడానికి ఈ విజయం దొహదపడుతుంది. మరి ఈ బ్యూటీకి ఇండస్ట్రీ లో క్లోజ్ ఫ్రెండ్ ఎవరు అంటే? మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ పేరు చెప్పింది. దుల్కర్ అమ్మడికి ఎంత క్లోజ్ ఫ్రెండ్ అంటే? ఐదేళ్ల క్రితమే పరిచయమైన బాల్య స్నేహితుడంత గొప్పగా ఇద్దరు కొనసాగుతున్నట్లుగా తెలిపింది. కష్టమొచ్చినా? సంతోషం కలిగినా ఏ సెలబ్రేషన్ అయినా దుల్కర్ తోనే అంటోంది.కెరీర్ కి సంబంధించి సలహాలు తీసుకోవాలన్నా? తనను మాత్రమే అడుగుతానంది. ఇద్దరు రెగ్యులర్ గా కలు స్తుంటారు. రోజులో ఒక్కసారైన కలిసి మాట్లాడుకోవడం ఐదేళ్లగా బాగా అలవాటైన పనిగా తెలిపింది. అవసరమైతే చిన్న పిల్లగా మారిపోయి ఆటలు కూడా ఆడుకుంటామంది. మొత్తానికి దుల్కర్ అమ్మడికి గొప్ప స్నేహితుడని మాటల్ని బట్టి తెలుస్తోంది. మరి ఇద్దరి మధ్య స్నేహం ఎలా కుదిరిందంటే? ఐదేళ్ల క్రితం వరణే ఆవశ్యమండ్ అనే చిత్రంలో కలిసి నటించారు. అప్పుడే దుల్కర్ పరిచయమయ్యాడు.అలా మొదలైన పరిచయం తక్కువ సమయంలోనే స్నేహితులుగా మారారు. సాధారణంగా ఇండస్ట్రీలో హీరో-హీరోయిన్ మధ్య స్నేహం అన్నది పెద్దగా కనిపించదు. ఏ సినిమాకు కలిసి పని చేసినా ఆ సినిమా వరకే పరిమితమవుతుంది. ఆ తర్వాత ఎలాంటి రిలేషన్ షిప్స్ కనిపించవు. కానీ దుల్కర్ తరహాలోనే నాని, నితిన్, శర్వానంద్ లాంటి యంగ్ హీరోలు కూడా తాము పని చేసిన కొంత హీరోయిన్లతో స్నేహితులుగా కొనసాగడం కనిపిస్తుంటుంది.

# థైస్ అందాలతో తికమక పెడుతున్న ఆకాంక్ష సింగ్..!



ఈమధ్య కాలంలో హీరోయిన్స్ మరీ ఎక్కువగా అందాలు ఆరబోస్తూ ఆడియన్స్ ను అలరిస్తున్న విషయం తెలిసిందే. కొంతమంది బికినీలతో దర్శనమిస్తే.. మరికొంతమంది చిన్నచిన్న స్కర్ట్ వేస్తూ అందాలను బయటపెట్టేస్తున్నారు. ఇంకొంతమంది ట్రాన్స్పరెంట్ దుస్తులు ధరించి మరీ అందాలు ఆరబోస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇక్కడ ఒక నటి స్కర్ట్ ధరించి.. థైస్ అందాలతో ఆడియన్స్ ను తికమక పెట్టేసింది. ముఖ్యంగా పికిల్ బాల్ టోర్నమెంట్ కి ఆహ్వానం పలుకుతూ ఈమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.ఆమె ఎవరో కాదు ఆకాంక్ష సింగ్.. చలనచిత్ర నటిగా తనకంటూ ఒక గుర్తింపును సొంతం చేసుకున్న ఈమె.. నటి మాత్రమే కాదు గాయని , రచయిత్రి కూడా. అంతే కాదండోయ్ ఫిజియోథెరపిస్ట్ కూడా.. తొలిసారి సీరియల్స్ ద్వారా కెరియర్ ను ఆరంభించిన ఈమె.. సుమారుగా 10 నాటక ప్రదర్శనలలో కూడా పాల్గొనింది. ముఖ్యంగా ఈమె తల్లి కూడా నాటక రంగ నటిగా గుర్తింపు తెచ్చుకోవడం గమనార్హం. 2018లో నటించిన 'మళ్లీ రావా' సినిమాకు గాను ఉత్తమ నటిగా సైమా అవార్డును సైతం సొంతం చేసుకుంది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ప్రేక్షకులను అలరించే ఈమె తాజాగా..ఎల్లో అండ్ బ్లాక్ కాంబినేషన్లో మినీ స్కర్ట్ ధరించి థైస్ అందాలతో యువతను ఉక్కిరిబిక్కిరి చేసింది. పికిల్ టోర్నమెంట్ కి ఆహ్వానం పలుకుతూ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు సైతం తట్టుకోలేకపోతున్నారు. ఏది ఏమైనా ఆకాంక్ష సింగ్ తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.ఆకాంక్ష సింగ్ కెరియర్ విషయానికి వస్తే.. రాజస్థాన్లోని జైపూర్ లో పుట్టింది. 2017లో తెలుగు చిత్రం మళ్ళీరావా సినిమాతో హీరోయిన్గా ఇండస్ట్రీకి పరిచయమైంది. ఆ తర్వాత దేవదాస్ అనే సినిమాలో కూడా నటించిన ఈమె.. పహిల్వాన్ అనే కన్నడ చిత్రంలో కూడా నటించింది. 2022లో రన్ వే 34 అనే హిందీ సినిమాతో ప్రేక్షకులను అలరించిన ఈమె.. ఈ ఏడాది విడుదలైన షష్టిపూర్తి అనే తెలుగు చిత్రంలో కూడా నటించింది.సినిమాలలోనే కాదు టెలివిజన్ సీరియల్స్ లో కూడా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. 2012లో ' నా బోలే తుమ్ నా మైనే కుచ్ కహా' అనే సీరియల్ ద్వారా తెరకు పరిచయమైన ఆకాంక్ష.. అక్కడ నుంచి పలు సీరియల్స్ లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తూ వచ్చింది. ఇకపోతే ఈ సీరియల్ లో ఉత్తమ నటన కనబరిచినందుకు గానూ ఈమె 2012లో బంగారు అవార్డులకు నామినేట్ కూడా అయ్యింది. అయితే 2012లో వచ్చిన ఇండియన్ టెల్లీ అవార్డుల్లో భాగంగా ఇదే సీరియల్ కి ఉత్తమ నూతన నటి విభాగంలో అవార్డ్ ను దక్కించుకోవడం గమనార్హం. 2018లో ఏడవ సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డులకు గానూ ఉత్తమ మహిళ అరంగేట్రం విభాగంలో మళ్లీ రావా చిత్రానికి కూడా నామినేట్ అయ్యింది ఆకాంక్ష సింగ్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM